www.jananinadam.com

Follow :

జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి అయుధం

తెలుగు దినపత్రిక

ఆదివారం01 -11 - 2026

సంపుటి : 2 సంచిక : 174

ఆసిఫాబాద్ Asifabad

హైదరాబాద్ Hyderabad


ఎడిటర్ : జాధవ్ రోహిదాష్

Editor: JADAV ROHIDAS

పేజీలు : 06

వెల: రూ.2.00

Simultaneously published from
, Asifabad, Karimnagar, Adilabad ,
www.jananinadam.com




సర్దార్ పటేల్ 151వ జయంతి ఘనంగా నివాళులర్పించిన

2వ పేజీలో...

రాష్ట్రపతి, ప్రధాని





జీహెచ్ఎంసీ తీరుపై..

2వ పేజీలో...

హైకోర్టు ఆగ్రహం

కూల్చివేతలపై ప్రశ్నల వర్షం

- నిర్మాణాలపై జీహెచ్ఎంసీ వైఖరిపై హైకోర్టు ఆగ్రహం
- అనుమతులిచ్చి, క్రమబద్ధీకరించి మీరే కూల్చేస్తారా అని ప్రశ్న
- మల్కాజ్‌గిరి డిఫెన్స్ హౌసింగ్ సొసైటీ కేసులో తీవ్ర వ్యాఖ్యలు
- కౌంటర్లు దాఖలు చేసేందుకు జీహెచ్ఎంసీ, హైడ్రాకు తుది గడువు

హైదరాబాద్,: 'నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం, అక్రమ నిర్మాణాలను క్రమబద్ధీకరించడం మీరే చేసి, ఇప్పుడు మళ్లీ వాటిని కూల్చివేయమని అడగడమేంటి?' అంటూ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)పై తెలంగాణ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. భవన నిర్మాణ అనుమతులు, కూల్చివేతల విషయంలో జీహెచ్ఎంసీ వైరుధ్యపూరిత వైఖరిని కోర్టు తీవ్రంగా తప్పుబట్టింది.




శాస్త్రవేత్తలకు ప్రధాని మోదీ

2వ పేజీలో...

అభినందనలు

- జీఎస్ఎల్వీ-ఎఫ్18 రాకెట్ ద్వారా ఎన్‌వీఎస్-03 ఉపగ్రహం విజయవంతం
- ఇస్రో శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు ప్రధాని మోదీ అభినందనలు
- స్వదేశీ నావిగేషన్ వ్యవస్థ 'నావిక్' బలోపేతం అవుతుందని వెల్లడి
- కీలక సాంకేతికతల్లో ఆత్మనిర్భరతకు ఈ ప్రయోగం దోహదపడుతుందని వ్యాఖ్య

ఢిల్లీ,: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఖాతాలో మరో అద్భుత విజయం చేరింది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోటలో ఉన్న సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి జీఎస్ఎల్వీ-ఎఫ్18 రాకెట్ ద్వారా ఎన్‌వీఎస్-03 ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించింది. ఈ ప్రయోగం విజయవంతం కావడంపై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇస్రో శాస్త్రవేత్తలు, ఇంజనీర్ల బృందాన్ని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో ఒక పోస్ట్ చేశారు. ''జీఎస్ఎల్వీ-ఎఫ్18 ద్వారా ఎన్‌వీఎస్-03 ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు నా అభినందనలు. మన స్వదేశీ నావిగేషన్ వ్యవస్థ 'నావిక్'ను బలోపేతం చేయడంలో ఈ ప్రయోగం ఒక ముఖ్యమైన ముందడుగు'' అని ఆయన పేర్కొన్నారు. అత్యాధునిక సామర్థ్యాలతో కూడిన ఈ ఉపగ్రహం, కీలక సాంకేతికతల్లో దేశం ఆత్మనిర్భరత సాధించేందుకు మరింత దోహదపడుతుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన నావిగేషన్ సేవలు అందించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. మన అంతరిక్ష శాస్త్రవేత్తల అంకితభావం, నైపుణ్యం దేశానికి గర్వకారణంగా నిలుస్తున్నాయని మోదీ కొనియాడారు.



2వ పేజీలో...

ఇస్రో మరో ఘనత నింగిలోకి దూసుకెళ్లిన

ఎన్‌వీఎస్-03

శాటిలైట్

- ఎన్‌వీఎస్-03 ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో
- భారత నావిగేషన్ వ్యవస్థ 'నావ్ఐసీ'కి పెరగనున్న బలం
- కనీస కార్యాచరణకు అవసరమైన 4 ఉపగ్రహాల మైలురాయి పూర్తి
- దేశీయంగా అభివృద్ధి చేసిన అణు గడియారం ఈ ఉపగ్రహంలో మరో ప్రత్యేకత
- పౌర, సైనిక అవసరాలకు స్వదేశీ నావిగేషన్ సేవలు బలోపేతం



2వ పేజీలో...

కాంగ్రెస్ హయాంలో పటేల్‌కు

దక్కాల్సిన గౌరవం దక్కలేదు

అమిత్ షా తీవ్ర ఆరోపణలు

- ప్రజల జ్ఞాపకాల నుంచి పటేల్ ను చెరిపేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నించిందని ఆరోపణ
- దేశ సమైక్యతకు పటేల్ కృషి చేశారన్న అమిత్ షా
- అవిభాజ్య భారతదేశ నిర్మాణానికి పునాది వేశారని వ్యాఖ్య
- పలువురు నాయకులు కలిసి జీవితకాలంలో సాధించలేని పనులను పటేల్ తక్కువ సమయంలోనే పూర్తి చేశారన్న షా

ఢిల్లీ,:సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్‌కు దక్కాల్సిన గౌరవం కాంగ్రెస్ పాలనలో లభించలేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఆయనను వక్కనపెట్టి, ప్రజల జ్ఞాపకాల నుంచి చెరిపేసేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రయత్నించిందని ఆరోపించారు. పటేల్ 151వ జయంతి సందర్భంగా శనివారం ఢిల్లీలో

2వ పేజీలో...

హైదరాబాద్‌లో

హైడ్రా చర్యలు

- రామాంతపూర్ పెద్ద చెరువు వద్ద నిర్మాణాల కూల్చివేత
- చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నాయని తెలిపిన అధికారులు
- 40 ఏళ్లుగా పన్నులు కడుతున్నామంటున్న యజమానులు
- అధికారుల చర్యలపై హైకోర్టును ఆశ్రయించిన బాధితులు

హైదరాబాద్: హైదరాబాద్‌లోని రామాంతపూర్‌లో ఉన్న పెద్ద చెరువు వద్ద ఉద్రిక్తత నెలకొంది. చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న నిర్మాణాలను 'హైడ్రా' అధికారులు కూల్చివేశారు.



2వ పేజీలో...

ఎల్‌నినో ప్రభావం ఎదుర్కొనేందుకు

ప్రభుత్వం ముందస్తు చర్యలు

మంత్రి సీతక్క కీలక నిర్ణయం

- నాలుగు జిల్లాల్లో సింగూరు ప్రత్యామ్నాయానికి రూ.120 కోట్లు
- ఇతర జిల్లాలకు ఒక్కోటి రూ.కోటి చొప్పున నిధులు
- బోరుబావులు, ట్యాంకర్లతో నీటి సరఫరాకు ఏర్పాట్లు
- స్థానిక నీటి వనరులను అందుబాటులో ఉంచాలని ఆదేశం

హైదరాబాద్,: ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా తెలంగాణ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ప్రత్యామ్నాయ తాగునీటి ఏర్పాట్ల కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేసింది. సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో..



అమిత్ షా టూర్ వెనుక

భారీ వ్యూహం..!

2వ పేజీలో...

హైదరాబాద్, : తెలంగాణ రాజకీయ రంగంలో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ అంశం కాంగ్రెస్, బీజేపీల మధ్య రగులుతోంది. ఢిల్లీలోని చారిత్రాత్మక రామ్‌లీలా మైదాన్‌లో నవంబర్ 1న కాంగ్రెస్ పార్టీ ఓట్ చోరీ నినాదంతో నిర్వహించనున్న భారీ ర్యాలీకి సవాల్ విసురుతూ.. మరుసటి రోజే నవంబర్ 2న భాగ్యనగరంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రత్యక్షంగా పాల్గొనేలా లోక్‌తంత్ర బచావో – అరాజకతా హటావో పాదయాత్రను బీజేపీ ఖరారు చేసింది. ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటర్ల సవరణ ప్రక్రియను రాజకీయం చేస్తూ, కాంగ్రెస్ ఆడుతున్న నాటకాలను తిప్పికొట్టడమే లక్ష్యంగా చాణక్యుడు స్వయంగా రంగంలోకి దిగుతుండటంతో జాతీయ, రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిలు ఈసీ ప్రక్రియపై అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారనేది బీజేపీ ప్రధాన ఆరోపణ. మరణించినవారు , శాశ్వతంగా చిరునామాలు మారినవారు ,అడ్రస్‌లో లేనివారు, రెండు చోట్ల నమోదు చేసుకున్న డూప్లికేట్ ఓట్లను సాంకేతిక ఆధారాలతో ఈసీ తొలగిస్తుంటే, దానిని ఓట్ల చోరీ అని కాంగ్రెస్ ప్రచారం చేస్తోందని బీజేపీ నేతలు మండిపడుతున్నారు. చట్టబద్ధమైన సవరణ ప్రక్రియను అరాచకత్వంగా మార్చాలని చూస్తున్న కాంగ్రెస్ వైఖరిని ప్రజల వద్దకే వెళ్లి ఎండగట్టడమే ఈ పాదయాత్ర ముఖ్య ఉద్దేశం. ఈ పరిణామం వెనుక బీజేపీ జాతీయ నాయకత్వం నుదీర్ఘ రాజకీయ వ్యూహం దాగి ఉందనేది స్పష్టమవుతోంది.

ఐడీబీఐ ఉద్యోగుల ఆందోళనలను

ఎందుకు పట్టించుకోవడం లేదు..?

కేంద్రం తీరుపై కేటీఆర్ ప్రశ్నలు



2వ పేజీలో...

హైదరాబాద్,: ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వ రంగ బ్యాంకులు పరిరక్షించాల్సిన జాతీయ ఆస్తులని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభిప్రాయపడ్డారు. ఐడీబీఐ బ్యాంక్ ప్రైవేటైజేషన్ నిలిపేయాలన్న తమ విజ్ఞప్తికి ఆందోళనకు మద్దతు తెలపాలని ఆల్ ఇండియా ఐడీబీఐ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేస్తూ.. తనకు ట్యాగ్ చేసిన అంశంపై కేటీఆర్ స్పందించారు. ఐడీబీఐ బ్యాంకు విలువను తక్కువగా అంచనా వేస్తున్నారన్న నివేదికలు నిజంగా ఆందోళన కలిగిస్తున్నాయని కేటీఆర్ అన్నారు. ఈ మేరకు కేంద్రానికి కేటీఆర్ పలు ప్రశ్నలు సంధించారు. బిడ్‌లు రిజర్వ్ ధర కంటే తక్కువకు వడిపోయిన వ్పుడు, నిబంధనలను, విలువ నిర్ధారణ పద్ధతిని ఎందుకు మార్చారన్నారు. ఐడీబీఐకి హైదరాబాద్‌లోని ప్రధాన భూమితో సహా విలువైన స్థిరాస్తి ఆస్తులు కూడా ఉన్నాయి.

జీహెచ్ఎంసీ తీరుపై హైకోర్టు ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి...

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని మల్కాజిగిరి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న డిఫెన్స్ హౌసింగ్ కోఆపరేటివ్ సొసైటీకి సంబంధించిన వివాదంపై హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సొసైటీ పరిధిలోని ప్లాట్లలో హైడ్రా చేపట్టిన కూల్చివేతలను సవాల్ చేస్తూ నర్సింహారెడ్డి తదితరులు పిటిషన్ దాఖలు చేశారు. మరోవైపు, సొసైటీకి చెందిన 6,039 చదరపు గజాల స్థలంలో జీహెచ్ఎంసీ డంపింగ్ యార్డ్ నిర్మించి, వాహనాలు పార్క్ చేస్తోందని సొసైటీ మరో పిటిషన్ వేసింది. జస్టిస్ జి.ఎం. మొహియుద్దీన్ ఈ కేసును విచారించారు. తమ వద్ద అన్ని అనుమతులు ఉన్నాయని, లేఅవుట్ కూడా క్రమబద్ధీకరించారని పిటిషనర్ల తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. దీనిపై స్పందించిన న్యాయమూర్తి, లేఅవుట్లను క్రమబద్ధీకరించిన తర్వాత, అందులోని ప్రజా వినియోగ స్థలాలను కాపాడాలని రెవెన్యూ, హైడ్రా శాఖలకు జీహెచ్ఎంసీ లేఖలు రాయడమేమిటని ప్రశ్నించారు. తమ సొంత స్థలంలోని నిర్మాణాలను తొలగించుకోకుండా, రెవెన్యూ శాఖను ఆశ్రయించాల్సిన అవసరం ఏమొచ్చిందని జీహెచ్ఎంసీని నిలదీశారు. ఈ నేపథ్యంలో, కౌంటర్లు దాఖలు చేసేందుకు జీహెచ్ఎంసీ, హైడ్రాలకు చివరి అవకాశంగా మూడు వారాల గడువు ఇస్తూ, తదుపరి విచారణను వాయిదా వేసింది.

శాస్త్రవేత్తలకు ప్రధాని మోదీ అభినందనలు

మొదటిపేజీ తరువాయి...

'నావిగేషన్ విత్ ఇండియన్ కాన్స్టలేషన్' (నావిక్) అనేది భారత్ సొంతంగా అభివృద్ధి చేసుకున్న ప్రాంతీయ నావిగేషన్ వ్యవస్థ. అమెరికాకుచెందిన జీపీఎస్ తరహాలోనే ఇది పనిచేస్తుంది. దేశ భద్రత, రవాణా, విపత్తుల నిర్వహణ, పౌర సేవలు వంటి అనేక రంగాల్లో కచ్చితమైన పొజిషనింగ్, టైమింగ్ సేవలను అందించడం దీని లక్ష్యం. ప్రస్తుతం ప్రయోగించిన ఎన్వీఎస్-03, నావిక్ కోసం రూపొందించిన రెండో తరం ఉపగ్రహాల్లో ఒకటి. ఇది నావిక్ వ్యవస్థకు మరింత శక్తిని అందించి, దానిసేవలను మరింత విస్తృతం చేయనుం ది. ఈ ఉపగ్రహంలో స్వదేశీ పరిజ్ఞానంతో తయారుచేసిన అటామిక్ క్లాక్ ఉండటం విశేషం. ఈ విజయంతో అంతరిక్ష రంగంలో స్వావ లంబన దిశగా భారత్ మరో కీలక ముందడుగు వేసినట్లయింది.

ఐడీబీఐ ఉద్యోగుల ఆందోళనలను ఎందుకు పట్టించుకోవడం లేదు..?

మొదటిపేజీ తరువాయి...

మరి వాటి విలువను సరిగ్గా లెక్కించారా..? ఐడీబీఐ ఉద్యోగులు లేవలెత్తిన ఆందోళనలను ఎందుకు పట్టించుకోవడం లేదు..? ఒక ప్రతిష్ఠాత్మక ప్రభుత్వ రంగ బ్యాంకును ప్రైవేట్ సంస్థలకు అమ్మే ముందు, కేంద్ర ప్రభుత్వం దేశానికి కొన్ని సూటి సమాధానాలు ఇవ్వాలి.. ఎందుకంత తొందర..? అని కేటీఆర్ ప్రశ్నించారు. దేశానికి పేరున్న ప్రభుత్వ రంగ బ్యాంకును ప్రైవేట్ సంస్థకు అప్పగించే ముందు కేంద్ర ప్రభుత్వం ప్రజలకు స్పష్టమైన సమాధానాలు చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. దేశ ప్రజల ఆస్తులైన ప్రభుత్వ రంగ సంస్థల విలువ, భవిష్యత్తు విషయంలో పారదర్శకత ఎందుకు పాటించడం లేదు..? అని కేంద్రాన్ని అడిగారు.

సర్దార్ పటేల్ 151వ జయంతి

మొదటిపేజీ తరువాయి...

ఢిల్లీ, అక్టోబర్ 31: భారత ఉక్కు మనిషి , దేశ తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 151వ జయంతి సందర్భంగా అక్టోబర్ 31 దేశవ్యాప్తంగా 'జాతీయ ఐక్యతా దివస్' ఘనంగా జరుపుకుంటు న్నారు. రాజధాని ఢిల్లీతో పాటు దేశవ్యాప్తంగా పలువురు నాయకులు పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఢిల్లీలో ప్రముఖుల అంజలి: ఢిల్లీలో ఏర్పాటు చేసిన స్మారక కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉ పరాష్ట్రపతి సీ.పీ. రాధాకృష్ణన్ పటేల్‌కు పుష్పాంజలి ఘటించారు. ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తరంజిత్ సింగ్‌సంధూ, ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా తదితరులు పాల్గొని పటేల్ చేసిన సేవలను స్మరించుకున్నారు. మహారాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కూడా పటేల్ జయంతి సందర్భంగా ప్రత్యేక నివాళులర్పించారు. ప్రధాని నరేంద్ర మోదీ సందేశం: ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. సర్దార్ పటేల్‌ను 'అఖండ భారత్ శిల్పి' అని కొనియాడారు. బలమైన, సమర్థవంతమైన, స్వయంసమృద్ధి కలిగిన భారతదేశ నిర్మాణానికి పటేల్ తన జీవితాన్ని అంకితం చేశారని, ఆయన త్యాగం వికసిత భారత్ నిర్మాణానికి ప్రేరణ అని పేర్కొన్నారు.

ఎల్‌నినో ప్రభావం ఎదుర్కొనేందుకు ప్రభుత్వం ముందస్తు చర్యలు

మొదటిపేజీ తరువాయి...

సింగూరు ప్రత్యామ్నాయ తాగునీటి అవసరాల కోసం రూ.120 కోట్లు కేటాయించినట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. ఇతర జిల్లాల్లో తక్షణ అవసరాల కోసం ఒక్కో జిల్లాకు రూ.కోటి చొప్పున నిధులు ఆమోదించినట్లు తెలిపారు. రాష్ట్రంలో తాగునీటి సరఫరా పరిస్థితి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై శనివారం ఉదయం మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లతో మంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. నీటి ఎద్దడి ఎదురయ్యే ప్రాంతాల్లో స్థానిక నీటి వనరులను వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట బోరుబావులను అద్దెకు తీసుకోవడంతో పాటు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు రవాణా ఏర్పాట్లు చేయాలని సూచించా రు. చేతిపంపులు, సింగిల్ ఫేజ్, త్రీ ఫేజ్ నీటి సరఫరా పథకాలు, బావులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. మిషన్ భగీరథ సరఫరాకు అంతరాయం ఏర్పడే గ్రామాలు, భూగర్భ జలాలు అడుగంటిన ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. నీటి పొదుపు, ఎల్‌నినో ప్రభావంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇటీవల హైదరాబాద్, మేడ్చల్, ఖమ్మం, యాదాద్రి తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకేలా చర్యలు చేపట్టాలని సీతక్క సూచించారు. తాగునీటి వనరుల వద్ద ఉన్న ఇంకుడు గుంతలు, మ్యాజిక్ పిట్లలోకి నీరు చేరేలా చూడాలని, నిర్మాణంలో ఉన్న పనులను రెండు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

అమిత్ షా టూర్ వెనుక భారీ వ్యూహం..!

మొదటిపేజీ తరువాయి...

ముఖ్యంగా తెలంగాణను రాబోయే రోజుల్లో కైవసం చేసుకోవాలనే దృఢ సంకల్పంతో ఉన్న అమిత్ షా, ఈ ఓటర్ల జాబితా రచ్చ ను కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పొలిటికల్ అస్త్రంగా మలుచుకోవాలని చూస్తున్నారు. రాహుల్ గాంధీ డిఫెన్స్ లోకి నెట్టిన ప్రతిసారీ ప్రత్యక్షంగా తానే వేదికపైకి వచ్చి కౌంటర్ ఇవ్వడం అమిత్ షా శైలి. హైదరాబాద్ ట్యాంక్ బండ్ పరిసరాల్లో వేలాదిమంది శ్రేణులతో సాగనున్న ఈ పాదయాత్ర ద్వారా సౌత్ ఇండియాలో కాంగ్రెస్ నరేటివ్‌ను పూర్తిగా పటాపంచలు చేయాలని భావిస్తున్నారు.రాష్ట్రంలో నెలకొన్న కరువు, తాగునీటి ఎద్దడి వంటి ప్రజా సమస్యలను పక్కనబెట్టి సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు 'ఢిల్లీ ర్యాలీ' కోసం గాల్లో విహరిస్తున్నారని బీజేపీ రాష్ట్రాధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. నిజమైన ఓటర్ల పేర్లు ఎక్కడైనా తొలగించి ఉంటే ఆధారాలతో చూపించాలని, సీఎం స్వగ్రామం కొండారెడ్డిపల్లికి రావడానికైనా తాము సిద్ధమని సవాల్ విసిరారు. ఓటర్లకు ఉన్న ఫారమ్-6 హక్కును వివరించకుండా, ఓట్ల పేరుతో కాంగ్రెస్ కేవలం రాబోయే స్థానిక ఎన్నికల్లో రాజకీయ ప్రయోజనం పొందాలని చూస్తోందని ధ్వజమెత్తారు. మరోవైపు, బిఆర్ఎస్ స్థానంలో కాంగ్రెస్‌కు ఏకైక ప్రత్యామ్నాయంగా తమను తాము నిలబెట్టుకోవడానికి బీజేపీకి ఇది ఒక సువర్ణావకాశంగా మారింది. తెలంగాణలో అధికారం చేజిక్కించుకోవాలంటే కేవలం అసెంబ్లీ స్థానాలే కాకుండా, హైదరాబాద్, రంగారెడ్డి లాంటి అర్బన్ సెంటిమెంట్‌ను తమవైపు తిప్పుకోవడం అత్యంత కీలకం. అందుకే అమిత్ షా నేరుగా వీధుల్లోకి వచ్చి పాదయాత్ర చేయడం ద్వారా కమలం క్యాడర్‌లో నూతన ఉత్సాహాన్ని నింపడంతో పాటు, తద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రతిపక్ష పాత్రను రీ-ఛార్జ్ చేయబోతున్నారు. ఢిల్లీలో రామ్‌లీలా మైదాన్ ర్యాలీతో కాంగ్రెస్ వేసిన ఎత్తుకు, మరుసటి రోజే హైదరాబాద్ పాదయాత్రతో అమిత్ షా వేస్తున్న పైఎత్తు దేశ రాజకీయాల్లో ప్రధాన ఆకర్షణగా మారింది. ఎన్నికల సమయానికి ఇంకా సమయం ఉన్నప్పటికీ, ఈ ఓటర్ల జాబితా సమరం ద్వారా కాంగ్రెస్-బీజేపీలు తెలంగాణ నేతలను జాతీయ స్థాయి రాజకీయ కురుక్షేత్రంగా మార్చేశాయనడంలో ఎలాంటి సందేహం లేదు.కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా నవంబర్ 2న తెలంగాణలో పర్యటనతో రాష్ట్ర రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది. ఈ పర్యటనను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకత్వం, భారీ ఎత్తున జన సమీకరణ చేసేందుకు సమాయత్తమవుతోంది.అమిత్ షా పర్యటన, పాదయాత్ర ఏర్పాట్లపై బీజేపీ ముషీరాబాద్ సీనియర్ నాయకులు రామచందర్ రావు, బీజేపీ సహ ఇంచార్జి అభయ్ పాటిల్, పార్టీ ప్రధాన కార్యదర్శులు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. కార్యక్రమాన్ని ప్రజాక్షేత్రంలో నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమగ్రంగా చర్చించారు.ఈ పర్యటనలో 'ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం.. అరాచకత్వంను అంతంచేద్దాం' అనే ప్రధాన నినాదంతో బీజేపీ భారీ పాదయాత్రను చేపట్టనుంది. కేవలం ఏదో ఒక గ్రౌండ్ లో లేదా వేదికలకే పరిమితం కాకుండా, నేరుగా ప్రజల మధ్య నుంచే పాదయాత్ర సాగాలని కేంద్ర బీజేపీ అగ్ర నాయకత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కేంద్ర నాయకత్వం ఆదేశాలతో బీజేపీ నేతలు నాంపల్లిలోని చారిత్రాత్మక ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, మొజంజాహీ



మార్కెట్ పరిసర ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు. పాదయాత్ర రూట్ మ్యాప్, రద్దీ నియంత్రణ, వేదిక ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడారు.తెలంగాణలో రాబోయే ఎన్నికలు, ప్రస్తుత రాజకీయ పరిస్థితుల దృష్ట్యా అమిత్ షా పర్యటన అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. అధికార పార్టీ వైఫల్యాలను, పాలనా వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ యాత్ర ప్రధాన లక్ష్యంగా తెలుస్తోంది. కేంద్ర మంత్రి అమిత్ షా స్వయంగా ర్యాలీ చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీజేపీ శ్రేణులు, కార్యకర్తల్లో ఉత్కంఠ నెలకొంది. ఈ సభ ద్వారా రాష్ట్రంలో తమ బలాన్ని మరోసారి నిరూపించు కోవాలని బీజేపీ నాయకులు యోచిస్తున్నారు.

నింగిలోకి దూసుకెళ్లిన ఎన్వీఎస్-03 శాటిలైట్

మొదటిపేజీ తరువాయి...



అమరావతి,: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో కీలక విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. దేశీయ నావిగేషన్ వ్యవస్థ 'నావ్ఐసీ' ను బలోపేతం చేసే లక్ష్యంతో చేపట్టిన ఎన్వీఎస్-03 ఉపగ్రహ ప్రయోగం విజయవంతమైంది. ఆంధ్రప్రదేశ్‌లోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి శుక్రవారం రాత్రి 11:51 గంటలకు జీఎస్ఎల్వీ-ఎఫ్18 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ప్రయోగం జరిగిన దాదాపు 20 నిమిషాల తర్వాత, 2,250 కిలోల బరువున్న ఎన్వీఎస్-03 ఉపగ్రహాన్ని రాకెట్ విజయవంతంగా నిర్దేశిత జియోసింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్ (జీటీవో)లోకి ప్రవేశపెట్టింది. ఈ విషయాన్ని ఇస్రో చైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ ధ్రువీకరించారు. రాకెట్‌లోని అన్ని వ్యవస్థలు అద్భుతంగా పనిచేశాయని, ఉపగ్రహం ఆరోగ్యంగా ఉందని ఆయన తెలిపారు. ఈ ప్రయోగ విజయంతో, నావ్ఐసీ వ్యవస్థ సమర్థంగా పనిచేయడానికి అవసరమైన కనీస నాలుగు ఉపగ్రహాల మైలురాయిని ఇస్రో చేరుకుంది. ఇది దేశీయ స్థాననిర్ణయ, నావిగేషన్, టైమింగ్ (పీఎన్‌టీ) సేవలకు భరోసానిస్తుంది. ఈ ఉపగ్రహంలో దేశీయంగా అభివృద్ధి చేసిన అణు గడియారాన్ని అమర్చడం మరో విశేషం. ఇప్పటికే ఉన్న ఎల్5, ఎస్-బ్యాండ్ సిగ్నళ్లతో పాటు కొత్తగా ఎల్1 ఫ్రీక్వెన్సీ బ్యాండ్‌లోనూ ఇది సిగ్నళ్లను ప్రసారం చేస్తుంది. దీనివల్ల భారత భూభాగంతో పాటు, దేశ సరిహద్దుల నుంచి 1,500 కిలోమీటర్ల వరకు నావిగేషన్ సేవలు అందుబాటులోకి వస్తాయి. గతంలో మొదటి తరం ఉపగ్రహాల జీవితకాలం ముగియడం, అణు గడియారాల్లో సమస్యలు రావడం, ఎన్వీఎస్-02 ఉపగ్రహం ప్రొపల్షన్ సమస్యతో విఫలం కావడం వంటి అడ్డంకులను అధిగమించి ఇస్రో ఈ విజయాన్ని సాధించింది. కేవలం 56 రోజుల వ్యవధిలోనే మరో జీఎస్ఎల్వీ ప్రయోగాన్ని చేపట్టడం ఇస్రో సామర్థ్యానికి నిదర్శనం. ప్రస్తుతం ఉపగ్రహం తన ఆన్‌బోర్డ్ ఇంజిన్ల సాయంతో తదుపరి కక్ష్య పెంపు విన్యాసాలు చేపడుతుంది. అనంతరం తుది పరీక్షల తర్వాత ఇది నావ్ఐసీ వ్యవస్థలో సేవలు అందించడం ప్రారంభిస్తుంది. రహదారి, సముద్ర నావిగేషన్, విపత్తు నిర్వహణ, వ్యవసాయం వంటి పౌర అవసరాలతో పాటు, సైనిక వ్యూహాత్మక అవసరాలకు కూడా నావ్ఐసీ వ్యవస్థ అత్యంత కీలకం కానుంది.

కాంగ్రెస్ హయాంలో పటేల్‌కు దక్కాల్సిన గౌరవం దక్కలేదు

మొదటిపేజీ తరువాయి...

నిర్వహించిన 'ఏక్తా రన్' కార్యక్రమంలో అమిత్ షా మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సర్దార్ పటేల్ స్మారకంగా ప్రపంచంలోనే ఎత్తైన విగ్రహమైన 'స్టాచ్యూ ఆఫ్ యూనిటీ'ని నిర్మించారని షా గుర్తుచేశారు. ఈ స్మారక నిర్మాణం ద్వారా పటేల్ సేవలు, ఆయన వ్యక్తిత్వాన్ని దేశవ్యాప్తంగా ప్రజలకు పరిచయం చేశారని పేర్కొన్నారు. దేశ సమైక్యతకు పటేల్ చేసిన కృషిని అమిత్ షా ప్రస్తావించారు. కేవలం 1,218 రోజుల్లోనే ఆయన అవిభాజ్య భారతదేశ నిర్మాణానికి పునాది వేశారని అన్నారు. పలువురు నాయకులు కలిసి జీవితకాలంలో సాధించలేని పనులను పటేల్ తక్కువ సమయంలోనే పూర్తి చేశారని వ్యాఖ్యానించారు. దేశాన్ని మాదకద్రవ్య రహితంగా మార్చేందుకు ప్రజలంతా సహకరించాలని షా పిలుపునిచ్చారు. 2029 డిసెంబర్ 31 నాటికి భారత్‌ను పూర్తిగా డ్రగ్స్ రహిత దేశంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. 'సషా ముక్త్ భారత్' సాధనతోనే 'వికసిత్ భారత్' లక్ష్యం దిశగా ముందడుగు వేయగలమని అన్నారు. ఈ ఏడాది మార్చి 31 నాటికి నక్సలిజం నిర్మూలన దిశగా దేశం పురోగతి సాధించిందని పేర్కొన్నారు. మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పటేల్ జయంతిని జాతీయ ఐక్యతా దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు షా చెప్పారు. ఆర్టికల్ 370

కాంగ్రెస్ పాలనలో రైతుల పరిస్థితి దయనీయం

మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్ నగర్ : కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతుల పరిస్థితి మరింత దారుణంగా తయారయ్యిందని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. మహబూబ్‌నగర్ జిల్లా మాచన్‌పల్లి లో ఎండిన పంటలను పరిశీలించారు.అనంతరం సబ్ స్టేషన్ వద్ద రైతులతో కలసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో దాదాపు రెండువందల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని పేర్కొన్నారు. పంటలు నష్టపోయిన ప్రతి రైతుకూ ఎకరాకు రూ. 25 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సక్రమంగా కరెంటు ఇవ్వకపోవడం వల్ల పంటలు ఎండిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. అప్పులు తీర్చేందుకు వలసలు పోయే పరిస్థితులు కల్పించారని పేర్కొన్నారు. కరెంటు ఉత్పత్తి చేసేందుకు బొగ్గు ఉన్నా కరెంటు ఉ త్పత్తి చేయడం లేదని ఆరోపించారు. తెలంగాణ నీళ్లను చంద్రబాబు కుప్పం నియోజకవర్గానికి తీసుకెళితే రేవంత్ రెడ్డి అందుకు సహకరించడం వల్ల మహబూబ్ నగర్‌లోని రిజర్వాయర్లలో నీళ్లు లేకుండా చేశారని విమర్శించారు. పాడి రైతులకు పశుగ్రాసం సబ్సిడీపై ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్‌కు మోసం చేయడం తప్ప ఏమి తెలియదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, సీనియర్ నాయకులు మల్లు నర్సింహా రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, రాఘవేందర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, మండల పార్టీ అధ్యక్షులు దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో హైడ్రా చర్యలు

మొదటిపేజీ తరువాయి...

చెరువు స్థలాన్ని ఆక్రమణల నుంచి కాపాడే చర్యల్లో భాగంగా ఈ కూల్చివేతలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఎఫ్‌టీఎల్ ప్రాంతంలో ఉన్న ఓ భారీ షెడ్డును అధికారులు తొలగించారు. అధికారుల చర్యలతో తాము తీవ్రంగా నష్టపోయామని ఆస్తుల యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 40 ఏళ్లుగా తాము క్రమం తప్పకుండా వన్నులు, విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నామని వారు తెలిపారు. గత మూడు రోజులుగా అధికారులు సర్వేలు నిర్వహిస్తున్నారని, ఈ నేపథ్యంలోనే తాము హైకోర్టును ఆశ్రయించామని బాధితులు వివరించారు. ముందుగా చెరువు ఎఫ్‌టీఎల్ హద్దులను స్పష్టంగా నిర్ణయించాలని, ఆ తర్వాతే చట్టపరమైన తమ భూములపై చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. గతంలోనూ ఇదే చెరువు పరిధిలో కూల్చివేతలు చేపట్టి, కొంత భూమిని పునరుద్ధరణ పనుల కోసం అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

అర్ధరాత్రి వేళ నిఘా మరింత పటిష్టం

జిల్లాలో ఆకస్మికంగా పెట్రోలింగ్ వ్యవస్థను తనిఖీ చేసిన ఎస్పీ



జగిత్యాల, అక్టోబర్31, : జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు రాత్రి వేళ నిఘాను మరింత బలోపేతం చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతిరేక చర్యలు, దొంగతనాలు తదితర ఘటనలను అరికట్టేందుకు బ్లూ కోల్ట్స్, పెట్రోకార్ వాహనాలతో నిరంతర గస్తీ నిర్వహించడంతో పాటు నైట్ బీట్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నిన్న అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో జిల్లా ఎస్పీ గారు జగిత్యాల, మెట్ పల్లి ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించి పెట్రోలింగ్ విధానాన్ని స్వయంగా పరిశీలించారు. విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందితో మాట్లాడి పలు సూచనలు చేశారు. రాత్రి వేళల్లో అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... రాత్రి సమయంలో సమర్థవంతమైన పెట్రోలింగ్ నిర్వహించడం ద్వారా ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యమన్నారు. సమయానుకూలంగా స్పందిస్తూ నేరాలకు ముందుగానే అడ్డుకట్ట వేయవచ్చని తెలిపారు. ముఖ్యంగా దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతిరేక చర్యలను నియంత్రించేందుకు రాత్రి నిఘాను మరింత పటిష్టం చేశామని పేర్కొన్నారు.జిల్లాలో ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించేందుకు అన్ని రకాల భద్రతా చర్యలు తీసుకుంటున్నామని, ఎలాంటి అనుమానాస్పద ఘటనలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

జీఎస్ఎల్వీ-ఎఫ్18 ప్రయోగం విజయవంతం..

ఇస్రోకు సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు



హైదరాబాద్, అక్టోబర్ 31: శుక్రవారం అర్ధరాత్రి 11.51 గంటలకు ఆంధ్రప్రదేశ్‌లోని షార్ (శ్రీహరికోట సతీష్ ధావన్ స్పేస్ సెంటర్) నుంచి భారత అంతరిక్ష పరిశోధన సంస్థ జీఎస్ఎల్వీ-ఎఫ్18 రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించింది. దీని ద్వారా అత్యాధునిక నావిగేషన్ ఉపగ్రహం ఎన్‌విఎస్-03 ని నింగిలోకి పంపింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇస్రోను ప్రశంసిస్తూ.. శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, సాంకేతిక సిబ్బందికి అభినందనలు తెలిపారు.సామర్థ్యాలకు మరింత బలం చేకూరుతుందని ముఖ్యమంత్రి రేవంత్ పేర్కొన్నారు. రవాణా, విమానయానం, సముద్ర నావిగేషన్ రంగాలకు మెరుగైన సేవలు అందుతాయన్నారు. పర్యవేక్షణ, అత్యవసర సేవల్లోనూ కీలకంగా మారనుందని తెలిపారు. ఇస్రో విజయం యావత్ దేశానికి గర్వకారణమన్న సీఎం.. భవిష్యత్తులో ఇస్రో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

జననినాదం,మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 31: ప్రజల సంక్షేమం, అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో కొనసాగుతున్న క్రిటికల్ కేర్ ఆసుపత్రి నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించి పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచేందుకు 129.25 కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయలతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో



సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఏకత్వానికి ప్రతిరూపమే జాతీయ ఐక్యతా దినోత్సవం

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

జననినాదం,మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 31: దేశంలోని ప్రజలందరి ఏకత్వానికి ప్రతిరూపమే జాతీయ ఐక్యత దినోత్సవం అని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, (రెవెన్యూ) వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్ లతో హాజరై వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తో జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేశ సమగ్రత, ఐక్యత, సమైక్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, జాతీయ ఐక్యతా స్ఫూర్తిని పెంపొందిస్తూ దేశ



సమగ్రతను పరిరక్షించేందుకు నిరంతరం కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాలల రక్షణే లక్ష్యం..

జిల్లా న్యాయ మూర్తి అనూష
విద్యార్థులకు న్యాయ అవగాహన...
పాఠశాలల్లో 'సురక్షిత్ బచ్పన్ అభియాన్'
పోక్సో చట్టం, బాలల హక్కులు, వ్యక్తిగత భద్రతపై అవగాహన

జననినాదం,సిర్పూర్(యు),కెరమెరి అక్టోబర్ 31:బాలలపై జరిగే నేరాలను అరికట్టి, విద్యార్థులకు సురక్షితమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, ఆధ్వర్యంలో పాఠశాలల్లో న్యాయ అవగాహన ఏర్పాటు చేశారు.లీగల్ లిటరసీ క్యాంప్స్‌లో భాగంగా 'సురక్షిత్ బచ్పన్ అభియాన్' పేరుతో జోడేఘాట్ పాఠశాల, జెడ్పీహెచ్ఎస్ కెరమెరి, ఆశ్రమ పాఠశాల మోడిలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు...జిల్లా న్యాయ మూర్తి మాట్లాడారు.పోక్సో చట్టం--2012 గురించి విద్యార్థులకు వివరించారు. బాలలపై జరిగే లైంగిక వేధింపులు, దాడులు, ఇతర నేరాల నుంచి రక్షణ కల్పించేందుకు ఈ చట్టంలో పొందుపరిచిన నిబంధనలు, నేరాలకు విధించే శిక్షలు, బాలల హక్కులు, బాధితులు పొందగలిగే న్యాయ సహాయం గురించి వివరించారు... ప్రతి విద్యార్థి తన హక్కులు, వ్యక్తిగత భద్రతపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మంచి స్పర్శ--చెడు స్పర్శ మధ్య తేడాను వివరించి, ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడితే భయపడకుండా తల్లిదండ్రులు, ఉ





పాధ్యాయులు లేదా నమ్మకమైన పెద్దలకు వెంటనే తెలియజేయాలని సూచించారు. బాలల హక్కులకు భంగం కలిగించే చర్యలపై అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు.ఎస్పై కె. రాజు మాట్లాడుతూ.. బాలలపై జరిగే నేరాల నియంత్రణలో పోలీసు శాఖ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు, చట్టాలను గౌరవించాలని సూచించారు. తమకు లేదా తోటి విద్యార్థులకు ఏదైనా వేధింపులు, ఇబ్బందులు ఎదురైతే వాటిని దాచిపెట్టకుండా పోలీసులను లేదా సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలిపారు. నేరాలపై ఫిర్యాదు చేసినప్పుడు చట్టపరంగా న్యాయం పొందే విధానాలను వివరించారు.
బాలల రక్షణ అనేది కేవలం ప్రభుత్వ శాఖల బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు. పిల్లలకు సురక్షితమైన వాతావరణం కల్పించడం, వారిలో చట్టాలపై అవగాహన పెంపొందించడం ద్వారా బాలల హక్కులను కాపాడవచ్చని తెలిపారు.
జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, పోలీసు శాఖ సమన్వయంతో నిర్వహించిన ఈ కార్యక్రమాలు విద్యార్థుల్లో బాలల హక్కులు, వ్యక్తిగత భద్రత, పోక్సో చట్టం, న్యాయ సహాయంపై అవగా,హన పెంపొందించేందుకు దోహదపడ్డాయి. ఈ కార్యక్రమంలో కొమురం భీమ్ ఉత్సవ కమిటీ చైర్మన్వెందూర్ రాజేశ్వర్, జోడేఘాట్ సర్పంచ్ ఆత్రం ధర్మ,తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఐక్యతకు కృషి చేసిన మహానుభావులు వల్లభ్ భాయ్ పటేల్

నివాళులర్పించిన ఎమ్మెల్యే ధన్ పాల్...

నిజామాబాద్ అక్టోబర్ 31: జాతీయ ఐక్యత కోసం కృషి చేసిన మహానుభావులు ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. వల్లభ్ భాయ్ పటేల్ జయంతి సందర్భంగా శనివారం నగరంలోని వర్ని చౌరస్తాలో గల విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 562 సంస్థానాలను విలీనం చేయడంలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. దేశ సమగ్రత ఐక్యతకోసం ఆయన చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తి దాయకమన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో గుజరాత్ లో ప్రపంచంలోనే ఎత్తైన " స్టాచ్యూ ఆఫ్ యూనిటీ " పటేల్ విగ్రహాన్ని నిర్మించి ఘనమైన నివాళి అందించారన్నారు. అలాగే నిజాం నిరంకుశ పాలనకు ముగింపు పలికి హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కావడానికి పటేల్ కీలక నిర్ణయాలు తీసుకున్నారన్నారు. ప్రధానంగా 1948 సెప్టెంబర్ 13న భారత సైన్యం హైదరాబాద్ సంస్థానంలో ఆపరేషన్ పోలో ప్రారంభించి, సెప్టెంబర్ 17న నిజాం లొంగుబాటు ప్రకటించడంతో హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ప్రవంతి రెడ్డి, బీజేపీ కార్పొరేటర్లు కల్పే అర్చనా చిరంజీవి,



జగదీష్ కులకర్ణి, మల్కాయి మహేందర్, మఠం పవన్, న్యాలం సునీత రాజు తదితరులు పాల్గొన్నారు.

చిట్టీల పేరుతో మోసం..

పోలీస్ స్టేషన్ ఎదుట బాధితుల ధర్నా



జననినాదం,ఆసిఫాబాద్జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31: ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో చిట్టీల వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. చిట్టీల పేరుతో డబ్బులు చెల్లించి, తమ సొమ్ము తిరిగి అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులు ఆందోళనకు దిగారు.తమకు న్యాయం చేయాలని, చిట్టీల రూపంలో చెల్లించిన డబ్బులను వెంటనే తిరిగి ఇప్పించాలని డిమాండ్ చేస్తూ పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు.చిట్టీ నిర్వాహకులుగా పేర్కొంటున్న రంకా ప్రకాష్, రంకా కళ్యాణి, రంకా సాయి నుంచి తమకు రావాల్సిన మొత్తాలను వెంటనే ఇప్పించాలని బాధితులు కోరారు. ఈ క్రమంలో బాధితులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.తమ కష్టార్జితాన్ని నమ్మకంతో చిట్టీలలో జమ చేశామని, ప్రస్తుతం డబ్బులు తిరిగి అందక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.పోలీసుల జోక్యంతో బాధితులు ధర్నాను విరమించారు. చిట్టీలు నిర్వహించిన వారిని ఆసిఫాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

ఐక్యతతోనే దేశ ప్రగతి దేశ సమగ్రతకు ప్రతి...

ఒక్కరూ కృషి చేయాలి కలెక్టర్ కె.హరిత

జననినాదం,ఆసిఫాబాద్జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31: దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ కె.హరిత పిలుపునిచ్చారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని శనివారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జాతీయ ఐక్యత దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులతో కలెక్టర్ ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు.భిన్న భాషలు, సంస్కృతులు, సంప్రదాయాలకు నిలయమైన భారతదేశంలో ఐక్యత, సమగ్రతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని కలెక్టర్ పేర్కొన్నారు. దేశ భద్రత, అంతర్గత రక్షణ కోసం ప్రజలంతా సమష్టిగా కృషి చేయాలని సూచించారు.
కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్, జిల్లా



రెవెన్యూ అధికారి దాసరి వేణు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

బియ్యం విక్రయ ధరలను తప్పనిసరిగా ప్రదర్శించాలి

జిల్లా పౌరసరఫరాల అధికారి వేణుగోపాల్

జననినాదం,మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 31: బియ్యం విక్రయదారులు తమ విక్రయ కేంద్రాలలో వివిధ రకాల బియ్యం గరిష్ట విక్రయ ధరల వివరాలను ప్రజలకు కనిపించే విధంగా తప్పనిసరిగా ప్రదర్శించాలని జిల్లా పౌరసరఫరాల అధికారి వేణుగోపాల్ అన్నారు. శనివారం మంచిర్యాల పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో గల శ్రీనాథ్ ట్రేడర్స్, హరి ఓం ట్రేడర్స్, మహేశ్వరి ట్రేడర్స్ బియ్యం విక్రయ దుకాణాలను డి.టి., ఆర్.ఐ., ఎన్ఫోర్స్మెంట్ అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి మాట్లాడుతూ పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు బియ్యం విక్రయదారులు తమ విక్రయ కేంద్రాలలో వివిధ రకాల బియ్యం గరిష్ట విక్రయ ధరలను తెలిపే ఫ్లెక్సీలను తప్పనిసరిగా ఏర్పాటు చేసి ప్రజలకు కనిపించే విధంగా ప్రదర్శించాలని తెలిపారు. బి పి టి బియ్యం కిలోకు 66 రూపాయలు, తెలంగాణ సోనా / హెచ్ఎంటి బియ్యం కిలోకు 74 రూపాయలు, జైశ్రీరామ్ బియ్యం కిలోకు 79 రూపాయలకు మించరాదని తెలిపారు. హోల్‌సేల్ వ్యాపారులు, కిరాణా వర్తకులు, మిల్లర్లు, బియ్యం



విక్రయదారులు ఈ ధరలను తప్పనిసరిగా పాటించాలని, నిర్ణీత ధరలకు మించి బియ్యం విక్రయించరాదని సూచించారు. వినియోగదారులకు ధరలపై స్పష్టమైన అవగాహన కల్పించేలా విక్రయ కేంద్రాలలో ధరల పట్టికలు, ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట ధరలను ఉల్లంఘించి అధిక ధరలకు బియ్యం విక్రయించిన వారిపై నిత్యావసర వస్తువుల చట్టం--1955 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వెడ్మ రాము సేవలు చిరస్మరణీయం...

39వ వర్ధంతి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నా ఐటీడీఏ పీఓ మంద మకరందు





జననినాదం,తిర్యాణి,అక్టోబర్31: గిరిజన నాయకుడు వెడ్మ రాము సేవలు, ఆశయాలు చిరస్మరణీయమని ఐటీడీఏ పీఓ మంద మకరందు అన్నారు. తిర్యాణి మండలం ఎద్దులపాడు గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన వెడ్మ రాము 39వ వర్ధంతిలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెడ్మ రాము స్మారక స్థలంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా నివాళు లర్పించారు.అంతకుముందు గ్రామానికి చేరుకున్న పీఓ మంద మకరందుకు గిరిజనులు తమ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాల ప్రకారం ఘనస్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన గిరిజన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ఆవశ్యకతను వివరించారు. తమ మూలాలను, ఆచార వ్యవహారాలను భావితరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.అనంతరం గ్రామస్తులతో సమావేశమైన పీఓ గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, రహదారులు, విద్య, వైద్యం తదితర మౌలిక సదుపాయాలపై ప్రజల నుంచి వివరాలు సేకరించారు. గ్రామస్తులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత అధికారులతో పరిశీలించి, పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.గిరిజన గ్రామాల సమగ్ర అభివృద్ధికి ఐటీడీఏ నిరంతరం కృషి చేస్తోందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గిరిజన నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభను వెలికితీయాలి

ప్రతి ఒక్కరిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి
ఐటీడీఏ పీవో మంద మకరందు
ఆశ్రమ పాఠశాల తనిఖీ.. విద్యార్థులతో కలిసి భోజనం

జననినాదం, తిర్యాణి 31: ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయాలని ఐటీడీఏ పీవో మంద మకరందు అన్నారు. శనివారం మధ్యాహ్నం తిర్యాణి మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. తరగతి గదులను పరిశీలించి డిజిటల్, ఆధునిక బోధనా పద్ధతుల అమలు తీరును తెలుసుకున్నారు. పాఠాలు సులభంగా అర్థమయ్యేలా బోధిస్తూ విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థుల విద్యా ప్రగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని పేర్కొన్నారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను గుర్తించి, వారిని అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలన్నారు. అనంతరం భోజనశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. ఉ



పాధ్యాయులు, విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కంప్యూటర్ ల్యాబ్, వంటశాల, మరుగుదొడ్లు, పాఠశాల పరిసరాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారం, మెరుగైన వసతులు కల్పించాలని, వారి సంక్షేమం విషయంలో నిర్లక్ష్యం వహించరాదని అధికారులను ఆదేశించారు.

రాజ్యాంగ పరిరక్షణ పేరిట కాంగ్రెస్ రాజకీయ డ్రామాలు

ఎన్నికల సంఘం, ఎస్ఐఆర్ పై కాంగ్రెస్ చేస్తుంది అనవసర రాద్ధాంతమే

కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ నవంబర్ 5న కరీంనగర్లో తలపెట్టిన మహా పాదయాత్రను విజయవంతం చేయండి

బిజెపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి



కరీంనగర్ 31: ఓటమి భయంతో అలమటిస్తున్న కాంగ్రెస్ పార్టీ, ఉనికిని చాటుకోవడానికే నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిరసన రాజకీయ డ్రామా మొదలుపెట్టిందని , రాజ్యాంగ పరిరక్షణ పేరిట , ఎన్నికల సంఘం , ఎస్ఐఆర్ పై కాంగ్రెస్ చేస్తున్నది అనవసర రాద్ధాంతమేనని బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి ఘాటుగా విమర్శించారు. నంబర్ 5న కరీంనగర్లో తలపెట్టిన మహా పాదయాత్రకు సంబంధించి కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని వివిధ మండలాల మహిళా మోర్చా అధ్యక్షులు, మహిళా ప్రజా ప్రతినిధులు , ముఖ్య నేతల తో సన్నాక సమావేశం కరీంనగర్ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు గుర్రాల నిర్మలరెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని అతిథి హోటల్లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ స్వతంత్ర రాజ్యాంగ సంస్థలైన కేంద్ర ఎన్నికల సంఘం పై బురదజల్లుతూ, రాజ్యాంగం ప్రమాదంలో ఉందనే నిరాధార ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టేందుకు కాంగ్రెస్ నాయకత్వం ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. ముఖ్యంగా నవంబర్ 1న ఢిల్లీలో రామ్ లీలా మైదానంలో తలపెట్టిన నిరసన కార్యక్రమం రాహుల్ గాంధీ బాధ్యతారాహిత్య వైఖరి, ఆయన రాజకీయ దురుద్దేశాన్ని స్పష్టంగా తెలియజేస్తుందన్నారు "పోలీసులకు, లాఠీలకు భయపడకండి" అంటూ లోక్‌సభ ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న రాహుల్ గాంధీ ప్రజలను, కార్యకర్తలను రెచ్చగొట్టడం ఉసికొల్పేలా మాట్లాడటమే కాంగ్రెస్ స్వార్థ రాజకీయాలకు నిదర్శనమన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం, మేయర్ కొలగని శ్రీనివాస్ , రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు, మాజీ జెడ్పీ చైర్మన్ కనుమల్ల విజయ లు మాట్లాడుతూప్రజాస్వామ్యబద్ధంగా పనిచేసే కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టను దిగజార్చేందుకు "ఓట్ల చోరీ", ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై నిరాధార ఆరోపణలు చేయడం ద్వారా రాజ్యాంగ వ్యవస్థల పట్ల కాంగ్రెస్‌కు ఉన్న అపనమ్మకాన్ని మళ్లీ బయటపెట్టుకుందన్నారు. చట్టబద్ధమైన సవరణలకు, ఈవీఎం సంస్కరణలకు చట్టసభల్లో చర్చించాల్సిన విపక్షం, వీధుల్లో నిరసనలు చేస్తూ అశాంతిని సృష్టించడానికి ప్రాధాన్యం ఇవ్వడం సరికాదన్నారు. పండుగల సీజన్ కొనసాగుతున్న సమయంలో రామ్‌లీలా మైదానంలో 10 లక్షల మందితో భారీ ర్యాలీ నిర్వహించడం వల్ల పాత, కొత్త ఢిల్లీ వ్యాపారాలు దెబ్బతింటాయని, రద్దీతో కోట్లాది రూపాయల వ్యాపారం నిలిచిపోతుందని ఢిల్లీ వ్యాపార సంఘాలు సోనియా గాంధీకి లేఖ రాసినప్పటికీ కాంగ్రెస్ స్పందించకపోవడం దారుణమని, ప్రజల, వ్యాపారుల శ్రేయస్సు కంటే తమ రాజకీయ లబ్ధే ముఖ్యాంశమని కాంగ్రెస్ నిరూపించిందనే విషయం దీంతో స్పష్టంగా అర్థమవుతుందన్నారు. దేశంలో కాంగ్రెస్ పూర్తిగా ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిందని, ఇటీవల పలు రాష్ట్రాల్లో బ్యాలెట్ పేపర్ ద్వారా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ కు చెంపపెట్టు లాంటి తీర్పు వచ్చిందన్నారు. అందుకే కాంగ్రెస్ రాజకీయ ఉనికి కోసం ప్రయత్నిస్తుందని , ఎన్నికల వ్యవస్థపై అపనమ్మకం కలిగించి ఓటమికి ముందస్తు సాకులు వెతుక్కునే ప్రయత్నం చేస్తుందని ఘాటుగా విమర్శించారు. ప్రధానంగా రాహుల్ గాంధీ ఒక "అరాచక శక్తిగా" మారి దేశ ప్రతిష్టను, రాజ్యాంగ సంస్థలను దెబ్బతీస్తున్నారని, ఎన్నికల్లో గెలవలేక ప్రజల్లో భయాందోళనలు సృష్టించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. ప్రజల సమస్యలపై కాకుండా రాజకీయ ప్రయోజనాల కోసం కేంద్ర ఎన్నికల సంఘం , ఎస్ ఐ ఆర్ ల పై కాంగ్రెస్ వివాదాలను లేవనెత్తి నిరసనలు చేయడం ఆ పార్టీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం లాంటిదన్నారు. కాంగ్రెస్ చేపట్టిన "నవంబర్ 1 రామ్‌లీలా నిరసన" రాజ్యాంగ పరిరక్షణ కోసం కాదని, కాంగ్రెస్ రాజకీయ క్రీడలో భాగమని స్పష్టం చేశారు . దేశంలో కాంగ్రెస్ అవలంబిస్తున్న విధానాలను , అరాచక పద్ధతులను ప్రజాక్షేత్రంలో ఎండ గట్టడానికి , ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి బిజెపి ఆధ్వర్యంలో ఈనెల 5న కరీంనగర్లో మహా పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్రలో ప్రజలు ,యువత , మహిళలు స్వచ్ఛందంగా భారీ ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కరీంనగర్ నగర పాలక సంస్థ మహిళా కార్పొరేటర్లు, ,సర్పంచ్ లు వివిధ మండలాల మహిళా మోర్చా అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ పీజీ కళాశాలలో ఘనంగా జాతీయ ఏక్తా దివస్



గోదావరిఖని 31: స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ ఏక్తా దివస్ ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కళాశాల మరియు హాజరై ఏకత దివస్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు అదేవిధంగా భారత దేశ మొదటి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ యొక్క సేవలను కొనియాడారు సర్దార్ పటేల్ దేశంలోని వివిధ సంస్థానాలను ఏకతాటిపై తీసుకువచ్చి స్వాతంత్ర భారత దేశంలో విలీనం చేయడం జరిగిందని ప్రిన్సిపల్ విద్యార్థిని విద్యార్థులు ఉద్దేశించి ప్రసంగించారు ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ చేరుకు రవి మాట్లాడుతూ విద్యార్థులు దేశ సమగ్రత మరియు ఐకమత్యాన్ని పెంపొందించాలని సూచించారు అనంతరం విద్యార్థులచే ఏకతా దివస్ ప్రతిజ్ఞను చేపించారు ఈ సందర్భంగా జాతీయ సమైక్యత మరియు సమగ్రత లో విద్యార్థుల పాత్ర అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ వ్యాసరచన పోటీలో ప్రథమ బహుమతిని కే శ్రీలక్ష్మి ద్వితీయ బహుమతిని వి సాత్విక తృతీయ బహుమతిని కే శ్రీజ సాధించారు మరియు ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ యాట ప్రసాద్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ చెరుకు రవి అధ్యాపకులు డాక్టర్ సుధా డాక్టర్ అంబిక రవీందర్ శ్యాంప్రసాద్ జ్యోతి డాక్టర్ సతీష్ కుమార్ ఉదయ్ కిరణ్ మరియు ఎంబీఏ ఎంసీఏ ఎం కామ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులకు ఘన సన్మానం

ముఖ్య అతిథిగా హాజరై సత్కరించిన కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

అధికారుల సేవలను కొనియాడిన సీపీ



కరీంనగర్ 31: పోలీసు శాఖలో సుదీర్ఘకాలం పాటు అంకితభావం, నిబద్ధత మరియు క్రమశిక్షణతో విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ బాలుసాని అంజయ్య, అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ బట్టు శ్రీనివాస్ లను కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా హాజరై, పదవీ విరమణ పొందిన అధికారులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... శాంతిభద్రతల పరిరక్షణలో మరియు ప్రజాసేవలో ఈ అధికారులు అందించిన విశేష సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. విధి నిర్వహణలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ అంచలంచెలుగా ఎదుగుతూ, శాఖ ప్రతిష్టను ఇనుమడింపజేసేలా సేవలందించడం అభినందనీయమని పేర్కొన్నారు. వారి అంకితభావం తోటి సిబ్బందికి ఆదర్శనీయమని ప్రశంసించారు. 42 సంవత్సరాల సుదీర్ఘ సేవా ప్రస్థానాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న అనంతరం వీరి శేష జీవితం ఆయురారోగ్యాలతో, కుటుంబ సభ్యుల మధ్య సుఖసంతోషాలతో గడవాలని సీపీ ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పదవీ విరమణ తర్వాత కూడా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, ఆర్ ఎస్సై తిరుపతి, పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సతీష్ కమిషనరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొని పదవీ విరమణ పొందిన అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు.

పోలింగ్‌లో అలసత్వం వద్దు

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న



నంద్యాల, అక్టోబర్ 31: నంద్యాల మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న కోరారు. నవంబర్ 1న జరగనున్న పోలింగ్ నేపథ్యంలో కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకూడదని సూచించారు.ఓటర్లు ఓటరు గుర్తింపు కార్డు లేదా ఆధార్, పాస్‌పోర్టు, డ్రైవింగ్ లైసెన్సు, పాన్‌కార్డు తదితర ఎన్నికల సంఘం అనుమతించిన గుర్తింపు పత్రాల్లో ఏదో ఒకటి చూపించి ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో ప్రచారం, ఓట్ల అభ్యర్థన నిషేధమని, ఓటర్లను వాహనాల్లో తరలించరాదని స్పష్టం చేశారు. మొబైల్ ఫోన్లు, కెమెరాలను ఓటింగ్ గదిలోకి తీసుకెళ్లడం, ఓటింగ్ ప్రక్రియను చిత్రీకరించడం నిషిద్ధమన్నారు.పోలింగ్ కేంద్రాల్లో సమస్యలు తలెత్తితే ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయాలని, సిబ్బంది విధులకు ఆటంకం కలిగించడం, గందరగోళం సృష్టించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు, అభ్యర్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సంయమనం పాటిస్తూ స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికలకు సహకరించాలని కమిషనర్ కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి, ప్రత్యేక ఉప కలెక్టర్ శివప్రసాద్ రెడ్డి, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ కె. కళ్యాణి బాయి, ఎంఈ నాగభూషణం రెడ్డి, డీఈలు పవన్ కుమార్, రసూల్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు విక్రమ్, శభరిష్, సీఎంఎం భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్రం

కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక వ్యతిరేక విధానాలు

నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్



రెబ్బెన31: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తోందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ విమర్శించారు. శనివారం రెబ్బెన గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు రమేష్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఉపేందర్ మాట్లాడుతూ 1920లో ఆవిర్భవించిన ఏఐటీయూసీ దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని పోరాడిన తొలి కార్మిక సంఘమని గుర్తుచేశారు. కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం సంఘం నిరంతరం పోరాడుతుందన్నారు. కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తూ కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తోందని ఆరోపించారు. కార్మికులు ఎన్నో పోరాటాలు, త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని, కనీస వేతనాన్ని రూ.26 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, జీవో నంబరు 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని కోరారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలన్నారు. ఆశా, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు, ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, సింగరేణికి నూతన బొగ్గు బావులు కేటాయించాలని, అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. కనీస పెన్షన్ రూ.10 వేలు ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు నత్యనారాయణ, కుమార్, నరేష్, రాజు, నుధాకర్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి రత్నం దేవాజి, ఉపాధ్యక్షుడు శంకర్, కార్మికులు లాలూ, సునీల్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

యు.డి.ఐ.డి., సదరం పెండింగ్

దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి

సెర్ప్ సిఈఓ దివ్య దేవరాజన్



జననినాదం,మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 31: యు.డి.ఐ.డి., సదరం కార్యక్రమాల లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని సెర్ప్ సిఈఓ దివ్య దేవరాజన్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, గ్రామీణ అభివృద్ధి, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సెర్ప్ సిఈఓ మాట్లాడుతూ జిల్లాలో యు.డి.ఐ.డి., సదరం శిబిరాల నిర్వహణను వేగవంతం చేయాలని, పెండింగ్‌లో ఉన్న యు.డి.ఐ.డి. సర్టిఫికెట్ల జారీ ప్రక్రియను నిబంధనల ప్రకారం పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన దివ్యాంగులను గుర్తించి, వారికి అవసరమైన వైద్య పరీక్షలు, ధ్రువీకరణ ప్రక్రియను సకాలంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థిని, విద్యార్థుల ఏకరూప దుస్తుల తయారీ పనుల పురోగతిపై సమీక్షించి, సంబంధిత అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు.జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య మాట్లాడుతూ జిల్లాలో యు.డి.ఐ.డి., సదరం కార్యక్రమాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి, అర్హులైన దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో ధ్రువీకరణ పత్రాలు జారీ చేసేలా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థిని విద్యార్థుల ఏకరూప దుస్తుల తయారీ త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి ఆర్ఎంఓ డా. శ్రీధర్, అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి అంజయ్య, డి పి ఎం అన్నాజీ, మెప్మా పి.డి. సుభాష్, విద్యాశాఖ సిబ్బంది, సదరం డిఈఓలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



కరీంనగర్ అక్టోబర్ 31:భారత దేశ తొలి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు గుండాటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యం లో ఇందిరా చౌక్ లో గల ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మామిడి సత్యనారాయణ రెడ్డి,గోపు మల్లారెడ్డి,తమ్మిడి హర్ర్జ,గుడిపాటి రమణా రెడ్డి,చాంద్ పాషా, అస్తాపురం రమేష్,లక్కిరెడ్డి కిరణ్,కుర్ర పోచయ్య ,భారీ, స్వప్న,దండె రవీందర్ ,బషీర్,శిల్ప తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు జడ్జి సిద్దిపేట జిల్లాలో పర్యటన



సిద్దిపేట31: రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ శరత్ శనివారం జిల్లాలో పర్యటించి జిల్లా కేంద్రంలోనీ సంతోషిమాత ఆలయం దగ్గరలో జువెనైల్ జస్టిస్ బోర్డును ప్రారంభించారు. జిల్లా కోర్టు ఆవరణలో కోర్టు సిబ్బంది మరియు కోర్టుపనుల మీద వచ్చే ప్రజల సౌకర్యార్థం మెడికల్ డిస్పెన్సరీని ప్రారంభించి వసతులను పరిశీలించారు. అనంతరం కోర్టు భవనంలోని మూడో ఫ్లోర్ లో గల కాన్ఫరెన్స్ హాల్లో జ్యుడీషియల్ అధికారులతో జ్యుడీషియరీ రివ్యూ లో పాల్గొన్నారు. శనివారం కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శనం చేసుకున్న అనంతరం జిల్లా కేంద్రానికి చేరుకున్న హైకోర్టు జడ్జి జస్టిస్ కె. శరత్ కు జిల్లా జడ్జి జి. సుదర్శన్, జిల్లా కలెక్టర్ కె. హైమావతి, కమిషనర్ ఆఫ్ పోలీస్ సాధన రష్మీ పెరుమాళ్ లు పూల బోకే అందించి స్వాగతం పలికారు. పోలీసు వారు గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా అదనపు జడ్జి జయప్రసాద్, జిల్లా న్యాయ సేవాసాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య, అదన్నపు డిసిపి కుషాల్కర్, బార్ అసోసియేషన్ సభ్యులు, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ధనరాజ్, న్యాయశాఖ, పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి విశేష కృషి

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన ఇందిరాగాంధీ
కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆత్రం శంకరరావు



జననినాదం,సిర్పూర్(యు),అక్టోబర్31: పేద ప్రజల సంక్షేమం, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విశేష కృషి చేశారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆత్రం శంకరరావు అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరాగాంధీ పేద ప్రజల ఆశాజ్యోతి అని కొనియాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలతో పాటు బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం ఆమె అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా పనిచేసిన ఆమె దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. దేశం కోసం, ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తూ తుపాకీ గుండ్లకు బలై ప్రాణత్యాగం చేశారని గుర్తుచేశారు. మహిళగా దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న అందుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పి. గణపతిరావు, నెట్నూర్ సర్పంచ్ ఎం. లక్ష్మణరావు, మహాగావ్ సర్పంచ్ జన్నెరావు, రాఘూపూర్ సర్పంచ్ లక్ష్మీ భీర్స, సిర్పూర్ (యు) ఉపసర్పంచ్ రామారావు, ధనోర సర్పంచ్ స్పందన భూపత్, ఏఎంసీ డైరెక్టర్ లచ్చన్న, వీణాబాయి, మాజీ ఎంపీపీ ఆత్రం దౌలత్‌రావు, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మోతిరాం, దేవీదాస్, ఆత్రం నాగోరావు, కే. నాగోరావు, శ్రీనివాస్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భూసేకరణ భూముల వివరాలు భూ భారతి రికార్డుల్లో నమోదు చేయాలి

: కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్



భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలి కలెక్టరేట్‌లో నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ సమావేశంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ బి. చెన్నయ్య, భూసేకరణ ప్రత్యేక అధికారి అరుణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31: నాగర్ కర్నూల్ జిల్లా లో నీటిపారుదల శాఖ అధికారులకు కలెక్టర్ కీలక ఆదేశాలుసాగునీటి ప్రాజెక్టులు, ప్రధాన కాలువల కోసం సేకరించిన భూముల వివరాలు నమోదు చేయాలి భూ భారతి పోర్టల్‌తో పాటు రెవెన్యూ రికార్డుల్లోనూ నమోదు తప్పనిసరి సంబంధిత మండలాల తహసీల్దార్లతో సమన్వయం చేసుకోవాలని సూచనజిల్లాలో 75 గ్రామాల్లో కొనసాగుతున్న భూముల రీ-సర్వే ప్రక్రియ ఇప్పటివరకు 15 గ్రామాల్లో పూర్తయిన రీ-సర్వే పనులు నీటిపారుదల శాఖకు బదిలీ చేసిన భూములను ప్రభుత్వ భూములుగా గుర్తించాలి రీ-సర్వేలో సేకరించిన భూముల వివరాలు పక్కాగా నమోదు చేయాలి పెండింగ్‌లో ఉన్న

ఆర్డిఓ కార్యాలయ నిర్మాణం కై ప్రత్తిపాదనలు పంపండి..



జయశంకర్ భూపాలపల్లి.అక్టోబర్ 31: నూతన ఆర్డిఓ కార్యాలయం ఏర్పాటుకు అనువైన స్థల గుర్తింపుతో పాటు ప్రతిపాదనలు అందచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా కేంద్రలోని భూపాలపల్లి ఆర్డీఓ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, కార్యాలయంలోని వివిధ విభాగాల పనితీరును, రెవెన్యూ సంబంధిత అంశాల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా నూతన ఆర్డీవో కార్యాలయ నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ, జీవో 76, జీవో 59 కింద అందిన దరఖాస్తులు, వాటి విచారణ పురోగతి, హైకోర్టు కేసులు, పట్టభద్రుల ఓటరు నమోదు, ఆర్ అండ్ ఆర్, గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణానికి అవసరమైన భూసేకరణ తదితర అంశాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ఆర్డీవో కార్యాలయ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని గుర్తించి, భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు సంబంధిత ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు.
జీవో 59 కింద అందిన దరఖాస్తుల విచారణను వేగవంతం చేసేందుకు మండలాల వారీగా వచ్చిన దరఖాస్తులను ప్రాతివదికగా తీసుకుని, క్షేత్రస్థాయిలో వరిశీలన నిర్వహించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. నిర్దేశిత చెక్‌లిస్ట్ ప్రకారం పారదర్శకంగా విచారణ చేపట్టి, అర్హతలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఎలాంటి జాప్యానికి తావులేకుండా నిర్ణీత గడువులో ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులకు సంబంధించి సకాలంలో కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయాలని, న్యాయపరమైన అంశాల్లో నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు.ప్రజలకు సంబంధించిన రెవెన్యూ సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించి పారదర్శకమైన సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ హరికృష్ణ, తహసీల్దార్ లక్ష్మీ రాజయ్య, ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను బడిబాట పట్టించేందుకు చొరవ

దసరా సెలవుల అనంతరం ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన



జననినాదం,జైనూర్ 31: దసరా సెలవులు ముగిసినా పాఠశాలలకు హాజరుకాని విద్యార్థులను తిరిగి బడిబాట పట్టించేందుకు నాయకులు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. జైనూర్ మండలం పోచంలొద్ది గ్రామపంచాయతీ పరిధిలోని కొండపటర్ గ్రామంలో సార్ మేడి గణపతిరావు, సర్పంచ్ మాడవి మనోహర్, ఉపాధ్యాయుడు కనక వెంకటేశ్వరరావు విద్యార్థుల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడారు. సెలవులు ముగిసిన నేపథ్యంలో పిల్లలను వెంటనే పాఠశాలలకు పంపించాలని కోరారు. పండుగల పేరుతో విద్యకు దూరం చేయకుండా, ప్రతి బిడ్డ క్రమం తప్పకుండా బడికి హాజరయ్యేలా చూడాలని సూచించారు. ఉన్నత చదువులతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని వివరించారు. ఐటీడీఏ పీఓ మంద మకరందన్ సూచనల మేరకు విద్యార్థుల హాజరుపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. గ్రామంలోని పిల్లలందరూ పాఠశాలలకు వెళ్లేలా గ్రామ పటేళ్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, ఆదివాసీ సంఘాల నాయకులు సహకరించాలని కోరారు.

పుష్కరాల పనులకు నవంబర్ 15లోగా ప్రణాళికలు సిద్ధం చేయాలి

తాత్కాలిక పనుల టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలి.



జయశంకర్ భూపాలపల్లి.అక్టోబర్ 31: గోదావరి పుష్కరాలు--2027 ఏర్పాట్లపై జిల్లాల కలెక్టర్లతో దేవాదాయ శాఖ కార్యదర్శి శైలజా రామయ్యర్ సమీక్షగోదావరి పుష్కరాలు--2027ను దృష్టిలో ఉంచుకుని చేపట్టిన ఏర్పాట్లను వేగవంతం చేయాలని దేవాదాయ శాఖ కార్యదర్శి శైలజా రామయ్యర్ అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి భూపాలపల్లి, నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల, మంచిర్యాల, పెద్దపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పుష్కరాల ఏర్పాట్ల పురోగతిని సమీక్షించారు. ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, దేవాదాయ, విద్యుత్తు, ఇరిగేషన్, పంచాయతి రాజ్, మిషన్ భగీరథ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుష్కరాలకు సంబంధించి తాత్కాలిక పనులపై ప్రత్యేక దృష్టి సారించి టెండర్ల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. బాసర, కోటిలింగాల, మంథని, కాళేశ్వరం, భద్రాచలం తదితర ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఘాట్ల నిర్మాణం, మరమ్మతులు, భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.తాత్కాలిక పనులకు సంబంధించి తొలి విడత ప్రణాళికలు, అంచనాలను నవంబర్ 15వ తేదీలోగా సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అవసరమైన పనులను గుర్తించాలని, చేపట్టే ప్రతి పనిలో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.గోదావరి పుష్కరాల సందర్భంగా భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు పర్యాటక రంగ అభివృద్ధికి కూడా ప్రాధాన్యం ఇవ్వాలని కార్యదర్శి సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు ప్రణాళికలతో పుష్కరాల నిర్వహణను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో దేవాదాయశాఖ కమీషనర్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

మెట్ పల్లి లో ఘనంగా ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవం

కార్మిక హక్కుల పరిరక్షణకు ఏఐటీయూసీ నిరంతర పోరాటం
- జిల్లా అధ్యక్షుడు ఎశమేని గణేష్



మెట్‌పల్లి, అక్టోబర్ 31: భారతదేశ తొలి కార్మిక సంఘం ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మెట్‌పల్లి పట్టణంలోని వెల్లుల రోడ్డులో ఏఐటీయూసీ జెండాను జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఎశమేని గణేష్ ఆవిష్కరించారు. అనంతరం కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా అధ్యక్షుడుఎశమేని గణేష్ మాట్లాడుతూ, భారతదేశంలో కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతున్న సంఘం ఏఐటీయూసీ అని అన్నారు. ఏఐటీయూసీ నిర్వహించిన అనేక పోరాటాల ఫలితంగా కార్మికులకు అనేక చట్టాలు, హక్కులు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, మెరుగైన వేతనాల సాధనలో ఏఐటీయూసీ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను, చట్టాలను హరించే విధంగా వ్యవహరిస్తోందని ఆయన విమర్శించారు. కార్మికుల హక్కులను కాపాడేందుకు కార్మికులంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేసి, కార్మికులకు కనీస వేతనంగా నెలకు రూ.26,000 చెల్లించాలని కోరారు. ప్రతి కార్మికుడికి పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు పండుగ సెలవులు, జాతీయ సెలవులు, మెటర్నిటీ సెలవులు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.కార్మికుల హక్కుల సాధన కోసం ఏఐటీయూసీ తన పోరాటాలను మరింత ఉధృతం చేస్తుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బర్ల లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి ఎండి ఉస్మాన్, మెట్ పల్లి మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షుడు లంక శ్రీకాంత్, యు. శ్రీనివాస్, సెంట్రింగ్ వర్కర్ యూనియన్ ప్రెసిడెంట్ గద్దల బాలరాజు, పొట్ట ప్రసాద్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఖాతా వినయ్, ఓడల రాకేష్, చౌదరిశివకుమార్, గోవర్ధన్, మాతంగి శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో ఉండని వైద్యులు..!

15 మంది సిబ్బంది ఉన్నట్లు జాబితా.. ఆసుపత్రిలో ఒక్క డాక్టరూ లేరు
తుడుందెబ్బ మండల గౌరవ అధ్యక్షుడు పేందోర్ శంకర్‌రావు
ఆసుపత్రిలో వైద్య సిబ్బంది లేక వచ్చే రోగులకు అందర్నీవైద్యం
సమ్మె పాటలు వైద్య సిబ్బంది లు
గ్రామాలలో సరైన వైద్యం వ్యాక్సినేషన్ కావడం లేదని తెలిపారు





జననినాదం,సిర్పూర్(యు), అక్టోబర్ 31: ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో లేకపోవడంపై తుడుందెబ్బ మండల గౌరవ అధ్యక్షుడు పేందోర్ శంకర్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 15 మంది సిబ్బంది ఉన్నట్లు జాబితాలో పేర్లు ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఒక్క వైద్యుడు కూడా అందుబాటులో ఉండటం లేదని ఆరోపించారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులు ఆసుపత్రికి వస్తే వైద్యం అందించేదెవరని ప్రశ్నించారు. ప్రజా ప్రభుత్వం అంటూ గొప్పలు చెప్పుకునే నాయకులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో నెలకొన్న దుస్థితిపై ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు.ఆసుపత్రిలో విధులు నిర్వహించే స్టాఫ్ నర్స్, ఏఎన్ఎంలు లేకపోవడంతో ఆసుపత్రిలో వైద్యుల కొరత ఉండటంతో గిరిజన గ్రామాల నుండి వచ్చే రోగులకు సరైన వైద్యం అందడం లేదని తెలిపారు. రాత్రి సమయంలో ప్రసవం కొరకు వచ్చే వారికి జైనూర్ ఆస్పత్రికి పంపించడం జరుగుతుంది. ప్రభుత్వం వైద్య సిబ్బందిలో సమస్యలను వెంటనే తీర్చి వారికి విధులకు పంపించి ప్రజలకు సరైన వైద్యం అందించే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. గత 18 రోజుల నుంచి సమ్మెలో ఉన్న పట్టించుకోకుండా సమ్మె పాట పాడటంతో గ్రామాలలో సరైన వైద్యం అందక గర్భిణీ స్త్రీలకు చిన్నారులకు టీకాలు సరిగా అనడం లేదని తెలిపారు. పేద, గిరిజన ప్రజలకు అత్యవసర వైద్యసేవలు అందని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి ఆసుపత్రిలో వైద్యులు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోడసం ధర్మారావు, బీజేపీ మండల అధ్యక్షుడు మర్సుకోల మాణిక్‌రావు, మడావి మాణిక్‌రావు, తోడసం మాన్కు, తోడసం అంబారావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్,హేచ్,ఎం ఉద్యోగుల న్యాయమైన పోరాటానికి టీ డీ పీ మద్దతు.

టీడీపీ అధికార ప్రతినిధి ప్రొఫెసర్ తిరునగరి జ్యోత్స్న



జయశంకర్ భూపాలపల్లి,అక్టోబర్ 31: జాతీయ ఆరోగ్య మిషన్ ఎన్,హేచ్,ఎం పరిధిలో పనిచేస్తున్న డాక్టర్లు, వైద్య సిబ్బంది, ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన నిరసన కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ సంపూర్ణ సంఘీభావం ప్రకటించింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి గౌరవ ప్రొఫెసర్ తిరునగరి జ్యోత్స్న చీనీవీ ఉద్యోగులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని, వారి పోరాటానికి మద్దతు ప్రకటించారు. ప్రొఫెసర్ తిరునగరి జ్యోత్స్న గారు మాట్లాడుతూ... చీనవీ ఉద్యోగులు ప్రజారోగ్య వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తూ ఎన్నో సంవత్సరాలుగా ప్రజలకు విశేష సేవలందిస్తున్నారని అన్నారు. ఉద్యోగుల దీర్ఘకాలిక సేవలను గుర్తించి రెగ్యులరైజేషన్, సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగుల న్యాయమైన హక్కుల సాధనకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.
అందె భాస్కరాచారి గారు మాట్లాడుతూ... చీనవీ ఉద్యోగుల పోరాటం న్యాయమైన పోరాటమని, ప్రభుత్వం వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా ఉద్యోగులకు భరోసా ఇస్తూ, మీరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మీ న్యాయమైన పోరాటానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. మీ హక్కుల సాధన కోసం మీతో కలిసి పోరాడుతాం. మీ గొంతుకను ప్రభుత్వానికి వినిపించి న్యాయం జరిగేలా కృషి చేస్తాం అని సంఘీభావం ప్రకటించారు.మొక్కిరాల జనార్దన్ రావు మాట్లాడుతూ.ఎన్,హేచ్,ఎంఉద్యోగులు ఎన్నో ఏళ్లుగా ప్రజలకు వైద్య సేవలందిస్తూ ఆరోగ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. అర్హత, అనుభవం కలిగిన ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు రెగ్యులరైజేషన్, సమాన పనికి సమాన వేతనం వంటి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్‌గా ఉద్యోగుల పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని, వారి సమస్యల పరిష్కారం కోసం పార్టీ తరఫున కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు చాడ మరియా (సురేఖ), మాచర్ల నాగేష్, ఎస్సీకే సాగర్, కందుకూరి నరేష్, చిత్రాల రామన్న, మరిగిద్దె రాజేశ్వర్ రావు, నల్లా రవి, రవీందర్ గుప్తా, అందె అభిలాష్ విశ్వకర్మ తదితర ఉమ్మడి వరంగల్ జిల్లా, జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు, చీనవీ జోజ ప్రతినిధులు, వివిధ విభాగాల వైద్యులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

రాధా రియల్టర్స్ బిల్డర్ కోసం 2,000
ఇళ్లు కూల్చివేసి 5,000 మందిని రోడ్డున పడేస్తారా?

మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



హైదరాబాద్ 31: వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 100 ఫీట్ల అలైన్‌మెంట్ ఇచ్చారుఅయితే ఆ అలైన్‌మెంట్ వల్ల హనుమంతుడి గుడి పోతుందని ప్రజలు చెప్పారు. ప్రజల కోరిక మేరకు 2018లో కేసీఆర్ గారు గుడి కూల్చివేయకుండా, ఇళ్లకు ఇబ్బంది కలగకుండా రోడ్డు వేయాలని ఉత్తర్వులు ఇచ్చారుకానీ 2026లో కేవలం కాంగ్రెస్ నాయకుల కోసం, ఆర్ఆర్ రియల్ ఎస్టేట్ సంస్థ కోసం అలైన్‌మెంట్ మారుస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. వెంటనే ఈ ఉత్తర్వులు రద్దు చేసి, పాత అలైన్‌మెంట్ ప్రకారం రోడ్డు వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము హరీష్ రావు.వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 100 ఫీట్ల అలైన్‌మెంట్ ఇచ్చారుఅయితే ఆ అలైన్‌మెంట్ వల్ల హనుమంతుడి గుడి పోతుందని ప్రజలు చెప్పారు. ప్రజల కోరిక మేరకు 2018లో కేసీఆర్ గుడి కూల్చివేయకుండా, ఇళ్లకు ఇబ్బంది కలగకుండా రోడ్డు వేయాలని ఉత్తర్వులు ఇచ్చారుకానీ 2026లో కేవలం కాంగ్రెస్ నాయకుల కోసం, ఆర్ఆర్ రియల్ ఎస్టేట్ సంస్థ కోసం అలైన్‌మెంట్ మారుస్తూ ఉత్తర్వులు ఇచ్చారువెంటనే ఈ ఉత్తర్వులు రద్దు చేసి, పాత అలైన్‌మెంట్ ప్రకారం రోడ్డు వేయాలని హరీష్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.

మద్యం తాగేందుకు వెళ్లి..
విద్యుదాఘాతంతో ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులు మృతి



మొయినాబాద్, అక్టోబర్ 31: మద్యం తాగేందుకు బహిరంగ ప్రదేశానికి వెళ్లిన ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులు విద్యుదాఘాతానికి గురయ్యారు. పోలీస్ పెట్రోలింగ్ వాహనాన్ని చూసి అక్కడి నుంచి పారిపోయే ప్రయత్నంలో పంట పొలానికి పందుల బెడద నుంచి రక్షణగా ఏర్పాటు చేసిన విద్యుత్తు తీగలకు తగిలి ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాద ఘటన రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చిలుకూరు గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న కేజీ రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన 8 మంది విద్యార్థులు శుక్రవారం రాత్రి పెద్దమంగళారం రెవెన్యూ పరిధిలోని పద్మావతి ఫంక్షన్ హాల్ వెనుక ఉన్న బహిరంగ ప్రదేశంలో మద్యం తాగేందుకు వెళ్లారు. అక్కడ మద్యం సేవిస్తుండగా అదే సమయంలో పోలీస్ పెట్రోలింగ్ వాహనం అటుగా వచ్చింది. దాన్ని చూసిన విద్యార్థులు భయపడి అక్కడి నుంచి పరుగులు తీశారు. ఈ క్రమంలో అడవి పందుల నుంచి పంట కాపాడుకునేందుకు ఓ రైతు పొలం చుట్టూ వేసిన విద్యుత్ తీగలకు తగిలారు. దీంతో విద్యుదాఘాతానికి గురై ఇద్దరు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. మృతుల వివరాలను సేకరించారు. మృతులను అత్తాపూర్‌కు చెందిన మోక్ష సాయి చరణ్ (20), బల్కంపేటకు చెందిన యశ్వంత్ (20)గా గుర్తించారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. కాగా, పంట పొలం చుట్టూ విద్యుత్ తీగలు ఏర్పాటు చేయడమే ఇద్దరు విద్యార్థుల మృతికి కారణమైందా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. పొలానికి విద్యుత్తు తీగలు ఏర్పాటు చేసిన రైతుపై కేసు నమోదు చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తున్నది.

'కేసుల్లో కన్విక్షన్ శాతం పెంచేలా సమర్థవంతంగా పని చేయాలి'

– కోర్టు డ్యూటీ అధికారుల సమీక్ష సమావేశంలో ఎస్పీ శరత్ చంద్ర పవార్



నీలగిరి, అక్టోబర్ 31 : కోర్టుల్లో కేసుల విచారణలో దోషులకు శిక్షలు పడే కన్విక్షన్ శాతాన్ని మరింత పెంచే దిశగా కోర్టు డ్యూటీ అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా పని చేయాలని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కోర్టు డ్యూటీ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసుల విచారణలో ఎలాంటి లోపాలకు తావులేకుండా ప్రతి కేసులో నేర నిరూపణ జరిగేలా సంబంధిత అధికారుల మధ్య సమన్వయం ఉండాలన్నారు. ప్రతి కేసులో దర్యాప్తు సమయంలో సేకరించిన ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాలు, వైద్య నివేదికలు, ఇతర కీలక పత్రాలను కోర్టులో సమర్పించే విషయంలో ఎలాంటి లోపాలు లేకుండా దర్యాప్తు అధికారులతో కోర్టు డ్యూటీ అధికారులు నిరంతరం సమన్వయం చేసుకోవాలని సూచించారు. కేసుల విచారణలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, పోక్సో కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కేసుల విచారణలో సాక్షుల హాజరు, సాక్ష్యాధారాల సమర్పణ. కోర్టు ప్రక్రియలను నిరంతరం పర్యవేక్షించాలని, పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమన్వయం చేసుకుంటూ నిందితులకు చట్టప్రకారం శిక్షలు పడేలా కృషి చేయాలని తెలిపారు. కేసుల్లో కన్విక్షన్ శాతం పెంపునకు ప్రతి కోర్టు డ్యూటీ అధికారి తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, కేసుల విచారణలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి పరిష్కరించడంలో చొరవ చూపాలన్నారు. కోర్టుల్లో నిందితులకు శిక్షలు పడేలా సమర్థవంతమైన సమన్వయం చేసి, కన్విక్షన్ శాతం పెంపులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులను ఆయన అభినందించారు. భవిష్యత్‌లో కూడా ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రమేశ్, సీఐలు శ్రీను నాయక్, బీషన్న, సంబంధిత పోలీస్ అధికారులు, కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

కురవిలో స్కూల్ వ్యాన్ బోల్తా
12 మంది విద్యార్థులకు గాయాలు..
డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమా?



కురవి, అక్టోబర్ 31: పాఠశాలకు వెళ్లేందుకు ఎంతో ఉత్సాహంగా స్కూల్ వ్యాన్ ఎక్కిన చిన్నారులకు తృటిలో పెను ప్రమాదం తప్పింది. డ్రైవర్ నిర్లక్ష్యంతో విద్యార్థులతో వెళ్తున్న వ్యాన్ అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో 12 మంది చిన్నారులు గాయపడ్డారు. అయితే వ్యాన్ చెరువు శిఖంలోని బూరుగు చెట్టుకు తగిలి ఆగిపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. లేదంటే వ్యాన్ నేరుగా చెరువులోకి దూసుకెళ్లి ఉండేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని గీతాంజలి ప్రైవేట్ పాఠశాలకు చెందిన టాటా ఏస్ వ్యాన్ శనివారం ఉదయం రేకుల తండాలో విద్యార్థులను ఎక్కించుకుంది. అనంతరం కురవి, తిరుమలాపురం గ్రామాల్లో మరికొందరు చిన్నారులను ఎక్కించుకుని నల్లెల్లకు బయలుదేరింది. ఈ క్రమంలో తిరుమలాపురం శివారులోని పెద్ద చెరువు కల్వర్టు వద్దకు రాగానే వ్యాన్ ఒక్కసారిగా అదుపుతప్పింది. రోడ్డు దిగి కల్వర్టు అంచు నుంచి కిందకు వెళ్లి చెరువు శిఖంలో బోల్తాపడింది. ఈ క్రమంలో అక్కడున్న బూరుగు చెట్టుకు వ్యాన్ తగిలి ఆగిపోయింది. వ్యాన్ చెట్టుకు తగిలి ఆగిపోవడంతో అందులోని చిన్నారులు ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. చెట్టు అడ్డుగా లేకుంటే వ్యాన్ నేరుగా చెరువులోకి దూసుకెళ్లేదని స్థానికులు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో రేకుల తండాకు చెందిన రెండో తరగతి విద్యార్థిని దక్షిత, రామచంద్రాపురానికి చెందిన యూకేజీ విద్యార్థి వేదాంశ్, తిరుమలాపురానికి చెందిన వెల్లెను వేదాంశ్, కురవికి చెందిన కానుగంటి తన్మయి శ్రీతో పాటు మొత్తం 12 మంది విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాద సమాచారం అందుకున్న కురవి ఎస్సై సతీష్ పోలీసు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్!: ప్రమాదం గురించి తెలియగానే పిల్లల తల్లిదండ్రులు ఘటనాస్థలికి చేరుకున్నారు. డ్రైవర్ పందిరి రాజేష్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపించారు. వాహనం నడుపుతున్న సమయంలో ఫోన్‌లో మాట్లాడుతుంటాడని డ్రైవర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కొందరు అతడిపై దాడికి పాల్పడటంతో డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. కాగా, వ్యాన్ డ్రైవర్‌కు డ్రైవింగ్ లైసెన్స్ కూడా లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. చిన్నారులను పాఠశాలకు తీసుకెళ్లే వాహనాల విషయంలో ఇలాంటి నిర్లక్ష్యాన్ని సహించకూడదని, సంబంధిత అధికారులు, పాఠశాల యాజమాన్యం బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తల్లిదండ్రులు తమ పిల్లలను ఇళ్లకు తీసుకెళ్లారు.

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి



సిరిసిల్ల, : సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమన్నారు. స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని సంస్థానాలను విలీనం చేసి అఖండ భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన ఆయన దూరదృష్టి, నాయకత్వ లక్షణాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమన్నారు. పటేల్ ఆలోచనలు, ఆశయాలు, స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని, ముఖ్యంగా యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని దేశ ఐక్యత, సమగ్రత పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు.ప్రతి ఒక్కరూ భారతీయులమనే భావనతో ఐకమత్యంగా ఉండాలని, జాతి ఐక్యతను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయడమే సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు అర్పించే నిజమైన నివాళి అన్నారు. -1టంమ6కార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్రచారి, ఆర్.ఐ లు సురేష్, రమేష్ సిఐ లు శ్రీనివాస్, నాగేశ్వరరావు, మధుకర్, ఎస్.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అన్ని డివిజన్ల సమగ్ర అభివృద్ధే లక్ష్యం
నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య

నీలగిరి, అక్టోబర్ 31 : నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్‌లోని అన్ని డివిజన్ల సమగ్ర అభివృద్ధే ప్రధాన లక్ష్యమని మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం కార్పొరేషన్ కౌన్సిల్ హాల్‌లో జరిగిన సాధారణ సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. నల్లగొండ కార్పొరేషన్‌ను పార్టీలకతీతంగా అభివృద్ధి చేసేందుకు ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఆదాయ వనరులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. క్లాక్ టవర్ సెంటర్లోని పాత ఆర్ అండ్ బి కార్యాలయం స్థలంలో కమర్షియల్ కాంప్లెక్స్, మల్టీప్లెక్స్, అదేవిధంగా క్లాక్ టవర్ సెంటర్‌ను అభివృద్ధి చేయడానికి ప్రపంచ బ్యాంకు రూ.138.21 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రూ.59.23 కోట్లు మంజూరు చేస్తూ పరిపాలన ఆమోదం తెలిపిందన్నారు. నల్లగొండను స్మార్ట్ సిటీగా రూపుదిద్దడంలో తమ వంతు సహకారం అందించాలని అమె కార్పొరేటర్లను కోరారు.

ఘనంగా ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

కార్మిక హక్కుల సాధన కోసం ఏఐటీయూసీ నిరంతర పోరాటం
నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేసే వరకు ఉద్యమం కొనసాగిస్తాం



శ్రీరాంపూర్, అక్టోబర్ 31 (నేటి ఇజం): శ్రీరాంపూర్ ఏరియాలోని సీసీ నరసయ్య భవన్ వద్ద ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ కందికట్ల వీరభద్ర య్య హాజరయ్యారు. తొలుత బ్రాంచ్ సెక్రటరీ ఎస్కే బాజీ సైదా ఎర్రజెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భం గా కందికట్ల వీరభద్రయ్య, బ్రాంచ్ సెక్రటరీ ఎస్కే బాజీ సైదా మాట్లా డుతూ..సింగరేణి సంస్థ పరిరక్షణతో పాటు కార్మికుల హక్కుల సాధన కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాటాలు చేస్తోందని తెలిపారు. సింగరేణి సంస్థను కాపాడుకోవడం, కార్మికుల సంక్షేమాన్ని పరిరక్షించ డం లక్ష్యంగా సేవ్ సింగరేణి జాతా, హెడ్ ఆఫీస్ ముట్టడి, జెన్కో ముట్టడి వంటి కీలక ఉద్యమ కార్యక్రమాలను నిర్వహించినట్లు పేర్కొ న్నారు. ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగా గుర్తింపు సంఘంగా కార్మికులకు ప్రయోజనం చేకూర్చే 24 కీలక ఒప్పందాలు కుదిరేలా కృషి చేశామని వెల్లడించారు. సొంత ఇంటి పథకం, పెర్క్‌పై పన్ను వంటి ముఖ్యమైన సమస్యల పరిష్కారానికి సంబంధించి కూడా ఒప్పందాలు సాధించామని తెలిపారు. కుదిరిన ఒప్పందాలను క్షేత్రస్థాయిలో అమలు చేయించి కార్మికులకు పూర్తి ప్రయోజనాలు అందేలా చూడాల్సిన బాధ్యత తమపై ఉందని స్పష్టం చేశారు.కార్మికు లకు దీపావళి బోనస్, లాభాల వాటా సాధించడంలో ఏఐటీయూసీ కీలక పాత్ర పోషించిందని నాయకులు పేర్కొన్నారు. ఏఐటీయూసీ నిరంతర పోరాటాలు, కార్మికుల ఐక్య ఉద్యమాల ఫలితంగానే నేడు సింగరేణి కార్మికులు దీపావళి బోనస్‌తో పాటు లాభాల వాటాను పొందుతున్నారని తెలిపారు. కార్మికులకు రావాల్సిన ప్రతి హక్కు, ప్రయోజనం అందే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. కార్మిక హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేసే వరకు ఏఐటీయూసీ ఉద్యమం కొనసాగుతుందని నాయకులు హెచ్చ రించారు. కార్మికులకు నష్టం కలిగించే విధానాలకువ్యతిరేకంగా జాతీయ స్థాయిలో కార్మిక సంఘాలను ఐక్యం చేస్తూ పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. కార్మికులు సాధించుకున్న హక్కులను కాపాడటంతో పాటు మెరుగైన వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, కార్మిక సంక్షేమం కోసం నిరంతరం ఉద్యమిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ రాచర్ల చంద్రమో హన్, ఏరియా సెక్రటరీ మూడ సుధాకర్, జిల్లా కార్యదర్శి అప్రోజ్ ఖాన్, అధికార ప్రతినిధి రాజ్ కుమార్, పిట్ సెక్రటరీలు నర్సింగరావు, నాగేశ్వరరావు,అసిస్టెంట్ పిట్ సెక్రటరీ వెంకటేష్, నాయకులు ప్రతాప్, జీపీ రావు, నరేందర్, సాయిలు, బిరయ్య తదితరులు పాల్గొన్నారు.

గోన రవీందర్ రావుకు
మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి పరామర్శ



కనగల్, అక్టోబర్ 31 : బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, కనగల్ మండలం తుర్కపల్లి గ్రామానికి చెందిన గోన రవీందర్ రావు మాతృమూర్తి, మాజీ సర్పంచ్ గోన ఎల్లమ్మ మరణించారు. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, నల్లగొండ, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, గాదరి కిశోర్ కుమార్ తుర్కపల్లిలోని వారి నివాసంలో పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. గోన ఎల్లమ్మ ఉ మ్మడి గ్రామ పంచాయతీకి సర్పంచ్ గా విశేషమైన సేవలందించి, గ్రామాభివృద్ధికి తోడ్పాడ్డారని కొనియాడారు. నివాళులర్పించిన వారిలో నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కనగల్ మాజీ ఎంపీపీ ఎస్.కె కరీం పాషా, జి ఎడవల్లి సింగల్ చైర్మన్ దోటి శ్రీనివాస్, నల్లగొండ నగర పార్టీ అధ్యక్షుడు భువనగిరి దేవేందర్, కనగల్ మండలాధ్యక్షుడు అయితగొని యాదయ్య, కార్యదర్శి జొన్నలగడ్డ శేఖర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సుంకిరెడ్డి వెంకటరెడ్డి, అవురేసి శ్రీనివాస్, నల్లబోతు యాదగిరి, పగిళ్ల యాదయ్య, బోయినపల్లి జానయ్య, చినకొని నాగరాజు, భార్గవ్ ఉన్నారు.

కొడంగల్‌లో కేజీబీవీ భవనంపై నుంచి పడి విద్యార్థినికి తీవ్ర గాయాలు.. సమాచారాన్ని గోప్యంగా ఉంచిన అధికారులు

మహబూబ్‌నగర్ : సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో కేజీబీవీ భవనంపై నుంచి పడి విద్యార్థినికి తీవ్ర గాయాలయ్యాయి. కోస్గి మండలం తోగపూర్ గ్రామానికి చెందిన గాయత్రి స్థానిక కేజీబీవీ కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతుంది. శుక్రవారం సాయంత్రం ఆమె భవనంపై నుంచి పడి కాలు విరిగిపోవడం తో పాటు ఆమెకు తీవ్రంగా గాయాలు అయ్యాయి. వెంటనే ఆమెను స్థానిక ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. కాగా సంబంధిత అధికారులు ఈ విషయాన్ని గోప్యంగా ఉంచడం వల్ల వలు అనుమానాలు వ్యక్త మవుతున్నాయి. మేడపై ఆరెసుకున్న బట్టలు తీసుకోవడానికి వెళ్లి ఎండ తీవ్రతకు కళ్లు తిరిగి పడినట్లు ఉపాధ్యాయులు, విద్యార్థులు తెలిపారు. ప్రస్తుతం విద్యార్థి పరిస్థితి విషమంగానే ఉన్నట్లు సమాచారం.

పర్యావరణ పరిరక్షణకు చిన్నారుల తపన

మంథని : కాకతీయ పాఠశాల చిన్నారులు చేసిన చిన్న ప్రయత్నం అందరినీ అబ్బురపరిచింది. శనివారం మంథని పట్టణంలోని ప్రముఖ పాఠశాల కాకతీయ పాఠశాల ప్రిన్సిపల్ ప్రదీప్ రెడ్డి ఆదేశాల మేరకు పాఠశాలలో ప్రీ ప్రైమరీ చదువుతున్న విద్యార్థులకు ప్లాస్టిక్ వ్యర్థాల పై అవగాహన కల్పించడానికి స్థానిక కూరగాయల మార్కెట్‌కు తీసుకువెళ్లారు. ప్లాస్టిక్ భూతం పర్యావరణానికి ఏ విధంగా హాని చేస్తుందో ఉపాధ్యాయినీ, ఉ పాధ్యాయులు అద్భుతంగా వివరించారు. చిన్నారులు వ్యాపారస్తులతో ప్రేమగా మాట్లాడడం అందరినీ ఆకట్టుకుంది. పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వాడవద్దని చిట్టి చిట్టి మాటలతో చిన్నారులు పలికిన పలుకులు అబ్బురపరిచాయి. చిన్నారులు చేస్తున్న ప్రయత్నాన్ని ఆద్యంతం అందరూ ఆసక్తిగా తిలకించారు. లీడ్ కో ఆర్డినేటర్ పావని రెడ్డి మాట్లాడుతూ.. సమాజం లో మార్పు రావాలంటే మనం మారాలని, చిన్న తరగతి నుంచే విద్యార్థులకు ప్రకృతి పరిరక్షణపై అవగాహన కల్పించాలని తెలిపారు. తమ విద్యార్థులు చేసిన ఈ చిరు ప్రయత్నం చూస్తే గర్వంగా ఉందని ఆమె పేర్కొన్నారు. తల్లిదండ్రులు ఇంటి వద్ద ప్రకృతిని ఏ విధంగా పరిరక్షించాలో విద్యార్థులకు సూచించాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, ప్రీప్రైమరీ లీడ్ విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ వన్ టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి బదిలీ

నీలగిరి, అక్టోబర్ 31 : నల్లగొండ వన్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి హైదరాబాద్ జోన్‌కు బదిలీ అయ్యారు. నల్లగొండ రూరల్, టూ టౌన్, వన్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా సుదీర్ఘ కాలం పాటు పనిచేసిన ఆయన తనదైన ముద్ర వేశారు. నల్లగొండ అప్పటి ఎస్పీ రంగనాథ్ ఫేస్‌బుక్ అకౌంట్‌ను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేయగా రాజస్థాన్ వెళ్లి నేరగాళ్లను పట్టుకురావడంలో అలాగే నల్లగొండ వన్ టౌన్ పరిధిలో సంచలనంగా మారిన ఒకే కుటుంబంలోని నలుగురి హత్య కేసు చేధనలో విశేష కృషి చేశారు. కాగా హైదరాబాద్ జోన్‌కు బదిలీ అయిన రాజశేఖర్‌రెడ్డి హైడ్రాలో ఇన్‌స్పెక్టర్‌గా వెళ్తున్నట్లు సమాచారం.

Printed, Published and Ownedby **JADAV ROHIDAS,** and Printed at RATNA GRAPHICS Printing press (Name&Adress) 2-3-703/7,Tirumalanagar colony,amberpet,policeline,Hyderabad,Telangana-500013 Published from H.No 12-27 Village;FatkalMangi,Mandal;Lingapur, Kumrambheem Asifabad, Adilabad,Mancherial,TELANGANA-504293. **Editor: JADAV ROHIDAS.RNI NO:TGTEL/25/A0870, Email: jananinadam@gmail.com**.Phone no:9550100197